www.prajadarbar.net

31 YEARS

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 19 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | SATURDAY, 03 APRIL 2025 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**డీప్ వాటర్ సీపోర్టు ప్రారంభించిన ప్రధాని**

**మోడీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేత శశిథరూర్**

**థరూర్‌ను చూసి కొందరికి నిద్ర పట్టదంటూ మోడీ చురకలు**




**తిరువనంతపురం, ప్రజాదర్బార్ :** కాంగ్రెస్ నేత శశిథరూర్ కేరళలో ప్రధాని మోడీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిపై మోడీ సెటైర్లు వేసారు. ఇది చూసి కొందరికి నిద్రపట్టదని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం కేరళలో పర్యటించారు. తిరువనంతపురం సమీపంలో రూ.8,900 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన విఝింజమ్ ఇంటర్నేషనల్ డీప్‌వాటర్ మల్టీపర్పస్ సీపోర్టును ప్రధాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తిరువనంతపురం ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హాజరయ్యారు. దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. ప్రతిపక్ష పార్టీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ ఫొటో చూసి కొందరికి నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. ఈ రోజు శశిథరూర్ ఇక్కడ ఉన్నారు. ఈ ప్రోగ్రామ్ కొందమందికి నిద్ర లేని రాత్రిని మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లిపోయిందని మోదీ చమత్కరించారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని థరూర్ వ్యక్తిగతంగా వెళ్లి స్వాగతించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. దిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరు కోగలిగా. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించానని థరూర్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ అధినాయత్వంతో శశిథరూర్ బంధం బీటలు వారుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా థరూర్ తన సొంత పార్టీపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆ మధ్య ఓ కేంద్ర ...(మిగతా 4లో)

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

**బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరులు కృతజ్ఞతలు**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన ...(మిగతా 4లో)





## చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- 60 వేల కోట్ల పనులకు శంకుస్థపానలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి.. వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

## దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**నేటి నుంచి 21 వరకు దరఖాస్తులు**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ ప్రక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల ప్రక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని ఛైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

**భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం**

**అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**




**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల ...(మిగతా 4లో)

## హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

**8న ప్రారంభించనున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :** హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

**ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం**

**బిజెపితో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు**

**హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక**



**సంగారెడ్డి, ప్రజాదర్బార్ :** పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్షం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు ...(మిగతా 4లో)

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

**అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం**

**నిజామాబాద్, ప్రజాదర్బార్ :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలను ఆదుకున్న ఘనత నాటి సిఎం కెసిఆర్‌దని నిజామాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కానీ పద్నాలుగు నెలలకే కాంగ్రెస్ మడత చుట్టేసిందని, అభివృద్ధి వెనక్కి పోయిందని అన్నారు. నీళ్లు, కరెంట్ ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తున్న ఘనత కేసీఆర్‌దని వేముల అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత తెలంగాణలో మాత్రమే అన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ తొమ్మిళ్లలో చేసి చూపించారని పేర్కొన్నారు. తెలంగాణలో కరువును పారదోలేందుకు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. దీంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ వంటి ఆధునిక జలాశయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. అలాగే భూగర్భ జలాలలు పెరిగాయన్నారు. రైతులకునీరు, రైతుబంధు సాయం వంటివి



అందడం,ధాన్యం కొనుగోళ్లు చేపట్టడంతో వారు సుఖంగా ఉన్నారని అన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు ముందుకు రాకున్నా కెసిఆర్ ముందుకు వచ్చి ధాన్యం కొనుగోళ్లను చేపట్టారని అన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులు ఆధునిక పద్ధతులు అవలంబిం చేలా చేశారని అన్నారు. ...(మిగతా 4లో)


## విద్యుత్ తీగలు తగిలి ఐదు గేదెలు మృతి



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ మే 2**
విద్యుత్ తీగలు తగిలి గేదె మృతిచెందిన సంఘటన సింగరేణి మండలంలోని బొక్కల తండా గ్రామంలో శుక్రవారం జరిగింది. గురువారం రాత్రి వచ్చిన గాలి దుమ్ము కి విద్యుత్ తీగలు కింద పడిపోవడంతో స్థానికుడు బాణోత్ హాథిరామ్ చెందిన ఐదు గేదె లు పొలాల్లో మేతకు వెళ్లిన సమయంలో కిందపడి ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్కు గురై మృతి చెందాయి. సుమారు రెండున్నార లక్షల విలువ చేసే గేదెలు మృతిచెందిందయని, తనకు నష్టపరిహారం ఇప్పించాలని హాథిరామ్ కోరుతున్నాడు.

## బాల్యమిత్ర ఫౌండేషన్ ఎస్ఎస్సి 94/95

**ఎల్లారెడ్డిపేట, మే 02, ప్రజాదర్బార్ ప్రతినిది:**
క్లాస్మేట్ బాల్య మిత్రురాలు పెరమండ్ల సుకన్య రవి దంపతుల కూతురు



సుస్వర పదవ తరగతి పరీక్షలు అత్యధిక మార్కులు 580/600 సాధించినందుకు సుస్వరను అభినందించి శాలువతో సత్కరించి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీస్తారని కోరుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించాం ఈ కార్యక్రమంలో బాల్యమిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, మరియు బాల్య మిత్రులు రాగుల ఎల్లారెడ్డి, గుండారపు వేణు రెడ్డి ,పల్లె రాజు, గౌరీ గారి సతీష్, నిమ్మ మహేందర్ రెడ్డి, గోగురి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోలేటి గ్రామంలో కార్డన్ సెర్చ్ మరియు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం

**రెబ్బెన : (ప్రజాదర్బార్)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రెబ్బెన



మండలంలోని గోలేటి లొ సర్కిల్ ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి మార్గదర్శకత్వంలో, ఎస్ఐ చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి గోలేటి గ్రామంలో కార్డన్ సెర్చ్ మరియు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిస్థితుల మెరుగుదల, మరియు పోలీస్–ప్రజల మధ్య సంబంధాలు బలోపేతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా గుడుంబా తయారీ మరియు కొనుగోలు చేస్తూ ఉన్న ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడమైనది. 50 వాహనాలు పరిశీలించబడి, అందులో 3 వాహనాలు సరైన పత్రాలు లేకపోవడం వల్ల స్వాధీనం చేయడం జరిగింది. యువతలో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇందులో ముఖ్యంగా సైబర్ నేరాలు,గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల దుష్పరిణామాలు,అక్రమ, అసాంఘిక కార్యకలాపాల ముప్పు పై అవగాహనా నిర్వహించి, పోలీస్ శాఖ నిబద్ధతతో ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తోంది. యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించి, మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. అక్రమాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**చిట్యాల మే 02 (ప్రజా దర్బార్)**
డి వై ఎఫ్ ఐ,ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మల్లం యాదయ్య 29వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వాలిబాల్ పోటీలో గెలిచిన ఏకలవ్య టీమ్ మొదటి బహుమతి 3000, రెండవ బహుమతి 2000 రూపాయలు వారి కుమారులు మల్లం స్వామి,మల్లం మహేష్ చేతుల మీదుగా



అందచేయడం జరిగింది. ఈ పోటీలకు సహకరించిన క్రీడా కారులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ అరూరి శ్రీనివాస్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కూనూరు గణేష్, ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్,డి వై ఎఫ్ ఐ మాజీ నాయకులు దేశబోయిన నరసింహ, దేశబోయిన లింగస్వామి,నాతి కిరణ్,గోలి సాయి కిరణ్,ఆడెపు రమేష్,అరూరి పవన్, సురకంటి బుచ్చిరెడ్డి, సురకంటి మోహన్ రెడ్డి, మేడి మనోజ్,కూరాకుల బాలు, గడ్డం నర్సి రెడ్డి,అంతటి ఆది ప్రకాష్, యశ్వంత్,మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు సన్మానం

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మండలంలో ఎస్.ఎస్.సి. పరీక్షల్లో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ మరియు గురుకుల పాఠశాలల విద్యార్థుకు అభినందన కార్యక్రమం జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించబడింది. క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి అధ్యక్షత వహించగా నేరేడుచర్ల మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దే విద్యా మందిరాలుగా నిలుస్తున్నాయి. ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక సౌకర్యాలు, విద్యా వనరులు, వాటిని సమర్థంగా వినియోగిస్తున్న ఉపాధ్యాయుల అనుభవజ్ఞానం, అంకితభావం విద్యార్థుల ప్రతిభను వెలిగించుతోంది. పట్టుదలతో పాఠశాలలకు సేవ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఉత్తమ మార్గదర్శకులవుతున్నారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దామరచర్ల ప్రణవి 564 మార్కులతో ప్రథమస్థానం, చిల్లేపల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కామల్లచందు ప్రియ, నిమిషకవి. కీర్తన 563 మార్కులతో సంయుక్తంగా ద్వితీయ స్థానంలో నిలిచారు. టాపర్స్‌గా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు కలిపి 14వేలు నగదు ప్రోత్సాహకాలు లయన్స్ క్లబ్ తరఫున అందచేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ, చార్టర్ ప్రెసిడెంట్



కొణతం సీతారామరెడ్డి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షులు రాచకొండ అంజయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు వీరమల్ల. సత్యనారాయణ, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, లాయర్ విశ్వనాథం, వల్లూరి శ్రీనివాసరావు, ములగండ్ల. వెంకట్ రెడ్డి ,బసవ కోటేశ్వరరావు, తక్కలపల్లి నాగార్జున, ఉపాధ్యాయులు శౌరి, రషీద్ ఖాన్ ,నాగేష్, అనంతరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల, పట్టణ సిపిఐ కార్యదర్శులుగా కత్తి శ్రీనివాస్ రెడ్డి, యల్లబోయిన సింహాద్రి

**నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్:**
నేరేడుచర్ల మండల, పట్టణ కార్యదర్శులుగా కత్తి శ్రీనివాసరెడ్డి, యల్లబోయిన సింహాద్రిని ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయనాయుడు తెలియజేశారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నుకోబడిన సిపిఐ మండల, పట్టణ కమిటీ బాధ్యులు సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆయా సమస్యల పరిష్కారం చేసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదుల్లాగా నిలవాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చూడాలని, గ్రామీణ ప్రాంతాల్లో పది నుంచి 20 ఎకరాలకు పైగా ఉన్న వారికి కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వాటిని రద్దు పరచి నిజమైన అర్హులకు అందేలా సహకరించాలని ఆయన కోరారు. నూతన మండల కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి నూతన పట్టణ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి మాట్లాడుతూ తమ మీద నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ సభ్యులకు పార్టీ నాయకత్వానికి జవాబుదారీగా ఉంటామని పార్టీని పట్టణంలో మరియు మండలంలో విస్తృత పరిచేందుకు తీవ్రంగా కృషి చేస్తామని తమ ఎన్నికకు సహకరించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైద్యాధికారిని చంపుతామని బెదిరించిన నేతలను అరెస్టు చేయాలి

### ఎమ్మార్పీ ఎస్ నాయకులు చందు, అంబాల నరేష్



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే 02 (ప్రజాదర్బార్):**
విధుల్లో భాగంగా తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారిని చంపుతామని బెదిరింపులకు పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంథని చందు, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు అంబాల నరేష్, పట్టణ అధ్యక్షుడు పెర్క సాగర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గోదావరిఖని శ్రీమమత ఆసుపత్రిలో నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ యంత్రాలను వినియోగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు, జిల్లా కలెక్టరు ఆదేశాలతో తనిఖీలకు వెళ్ళిన జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్నపై ఆసుపత్రి యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నేత చంపుతామని బెదిరించారని తెలిపారు. ఎవరి అనుమతి తీసుకొని తనిఖీలకు వచ్చావని విధులకు ఆటంకపరిచారని పేర్కొన్నారు. తనిఖీల్లో భాగంగా అక్రమంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ గదికి తాళంవేసి సీజ్ చేయగా వారు పగలగొట్టినట్లు వివరించారు. ఈ సంఘటనలో ఐఎంఏ డాక్టరుతోపాటు మరో ముగ్గురు వైద్యులు, రామగుండం ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు ఉన్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన డాక్టర్ నాగిరెడ్డి, డాక్టర్ బంగి అనిల్ కుమార్, మాజీ మేయర్ డాక్టర్ శ్రీనివాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చైర్మన్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, తదితరులపై కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. భవిశ్యత్తులో ఇలాంటి నేరాలకు పాల్పడితే ప్రజల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# బొబ్బిలిగామ పాఠశాల టెన్త్ టాపర్‌గా బూడిదిపాటి అశ్విని





**ప్రజాదర్బార్, మే 02 (సదాశివపేట)**
సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామంలో నివసిస్తున్న బూడిదిపాటి కృష్ణ –శోభ ల అమ్మాయి జడ్పిహెచ్ఎస్ బొబ్బిలి గ్రామ పాఠశాల పదవ తరగతిలో 512 మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా యువ నాయకులు శంభు ప్రసాద్ మరియు మిత్ర బృందం ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్విని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో విజయాలు సాధించాలని కోరుకుంటూ వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కూడా ప్రశంసించారు. ప్రతి ఒక్కరు కూడా విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి నా వంతు కృషి ప్రోత్సహం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మరియు పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన ప్రతి ఒక్క విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఆచరించిన కుల గణనన విధానం

### కేంద్ర ప్రభుత్వం అనుసరించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 2( ప్రజా దర్బార్):**
దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హర్షం వ్యక్తం చేశారు..ఈ సంద ర్భంగా సరితమ్మ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం తాజా నిర్ణయం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దార్శనికత నెరవేరబోతుందని అభిప్రా యపడ్డారు.రాహుల్ గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రభావితం చేయగలిగారని పేర్కొన్నారు...దేశంలో కుల గణన ప్రక్రియను ప్రారం భించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని,రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్ర మాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తుచే శారు..సాధారణ జన గణనతో పాటు కుల వారిగా గణాంకాలను సేకరించాలనే నిర్ణ యం హర్షించదగిన విషయమని సరితమ్మ పేర్కొన్నరు.



# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్‌కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# వారంలో మూడు రోజులు 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్'

**మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**ఇల్లంతకుంట, మే -02, ప్రజాదర్బార్ ప్రతినిధి**

ప్రతి వారంలో మూడు రోజులు 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో లిఎమ్మెల్యే ఆన్ వీల్స్‌లి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా,వాటిని తక్షణమే శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిష్కరించారు. అనంతరం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. లిరీచ్ ది అన్ రీచ్డ్ అనే థీమ్‌లి తో ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను తయారు చేయించి ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచామని, ఈ యాప్‌ను నియోజకవర్గంలోని 2.28 లక్షల మంది ఓటర్ల ఐడీకి అనుసంధానం చేయించామని వెల్లడించారు. ఓటర్లు తమ సమస్యలను నేరుగా ఈ యాప్‌లో అప్‌లోడ్ (నమోదు) చేసుకుంటే వాటిని అధికార బృందం పరిశీలించి పరిష్కరిస్తుందని వివరించారు. పరిష్కారాలను, ఇతరత్రా సమాచారాన్ని నోటిఫికేషన్ల ద్వారా ఆయా ఫిర్యాదుదారులకు పంపిస్తారాని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి నుంచే తమ సమస్యను విన్నవించుకునే అవకాశం దాని స్టేటస్ తెలుసుకునే అవకాశం కల్పించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను డిజైన్ చేసి యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే సంబందిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పోలీస్, తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అనంతారం గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్ మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితర అంశాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, తదితర రెవెన్యూ, పంచాయితీరాజ్, సెస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం శరీరానికి మాత్రమే మనస్సుకు కాదు

**- దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలి**

**- వైకల్యం అధిగమించడానికే సహాయ ఉపకరణాల పంపిణీ**

**- మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే, 02(ప్రజాదర్బార్):**

వైకల్యం శరీరానికి మాత్రమే మనస్సుకు కాదని దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష అధ్యక్షతన మహిళలు, పిల్లలు, దివ్యాంగులు & వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు చెందిన నలుగురు దివ్యాంగులకు బ్యాటరీ తో నడిచే ట్రై సైకిళ్లను అందించెందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమేనని మనస్సుకు కాదని, దివ్యాంగులు ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయడానికే ఈ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు సకలాంగులకు ఏమాత్రం తీసిపోరని వారు ఇంకా విభిన్న సామర్థ్యాలను కలిగి ఉంటారని కొనియాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే దివ్యాంగులకు ఉపాధి కల్పించడం లో భాగంగా వారికి ఉద్యోగ అవకాశాల కొరకు ఏ ఆఫీసుల చుట్టూ తిరగకుండా నేరుగా వారికోసమే ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకుంటే వారి అర్హతలకు తగిన ఉద్యోగం లభించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో మన ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమ కోసం వారి సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకంలో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలోని దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా మాట్లాడుతూ దివ్యాంగులకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఈ సహాయ ఉపకరణాలను ఉచితంగా అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. దివ్యాంగులు, ఈ సహాయ ఉపకరణాలను సక్రమంగా వినియోగించుకొని తమ వైకల్యాన్ని అధిగమించాలని సూచించారు. అనంతరం వెంకటాపూర్ మండలం లోని ఇంచర్ల గ్రామానికి చెందిన బళ్ల సంజయ్, గోవిందరావుపేట మండలంలోని కర్లపల్లి గ్రామానికి చెందిన నాగయ్య, పసర గ్రామానికి చెందిన కృష్ణ, కందికట్ల సాంబయ్య అనబడే 90% వికలాంగత్వం కలిగిన ఈ నలుగురు దివ్యాంగులకు 2 లక్షల రూపాయల విలువైన బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులు పేద కుటుంబానికి కన్నీరు మిగులు



**ప్రజాదర్బార్ (నర్సంపేట) 02 మే :**

నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మగాని నాగరాణి రాజేష్ దంపతులు గురువారం రాత్రి కురిసిన ఈదురు గాలులు, అకాల వర్షానికి జీవనోపాధి కోల్పోవడంతో పాటు వారికి కన్నీరు మిగిల్చింది. మాదన్నపేట కట్టపై నిర్మించిన రామలింగేశ్వర స్వామి టెంపుల్ వద్ద పూజా సామాన్లు కొబ్బరికాయలు, డబ్బాను పెట్టుకొని వచ్చే భక్తులకు మరియు ఈతకు వచ్చే వాళ్లకు కావలసిన వస్తువులను అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న బొమ్మగాని నాగరాణి నిన్నటి వర్షం వల్ల కట్టపై ఉన్న డబ్బా కట్టకింద పొలాలలో పడి పనికిరాకుండా పోయింది. దీంతో నాగరాణి దిక్కుతోచని స్థితిలో జీవనోపాధి కోల్పోవడంతో ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు ఆమె కన్నీటితో ఆలయానికి వచ్చే భక్తులు చెలించి పోయారు. ఆ సమయంలో అక్కడ ఉన్న యువజన సంఘాల సమైక్య వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ ఈ పేద కుటుంబానికి సామాజిక స్వచ్ఛంద సేవకులు టెంపుల్ కి వచ్చే భక్తులు, చెరువు వద్ద ఈతకు వచ్చే సిమ్మర్స్ సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం కూడా నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు.



మొదటి పేజీ తరువాయి

## అన్ని వర్గాలను ఆదుకున్న కెసిఆర్

కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటిని కొనసాగించడం లేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఆ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. పేదలు, రైతులకు సంక్షేమ పథకాలు పక్కాగా అందాయని గుర్తుచేశారు. రైతులకు వరికి రూ.500 బోనస్ ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ..ఇప్పుడు నోరెత్తడం లేదని విమర్శించారు. ప్రజలను అబద్ధాలతో ఆగంచేసే కాంగ్రెస్, బీజేపీ కావాలా.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని సూచించారు.

## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశీటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.


## కేరళలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారనున్నట్లు ప్రచారం మొదలైంది. ఇక, భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ పరిణామాల వేళ ఆయన మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపీగా గెలిచిన శశి థరూర్ గురించి ప్రధాని నేరుగా ప్రస్తావించడం అరుదైన విషయమని చెప్పవచ్చు. అంతేకాదు ఇప్పుడు శశి థరూర్ బీజేపీలో చేరారా అనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేరళలోని కాంగ్రెస్ పార్టీలో థరూర్ స్థానం గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో వచ్చాయి. ఇదే సమయంలో థరూర్ తన వ్యక్తిగత ఇమేజ్‌ను పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వేరుగా ప్రొజెక్ట్ చేస్తున్నారనే అభిప్రాయం బలంగా వినపడుతోంది.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల బిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలందరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## మందకృష్ణ మాదిగ ను కలిసిన కుత్బుల్లాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 2,**

ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మందకృష్ణ మాదిగ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ నాయకులు ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘమైన 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణకై పోరాటం చేసి విజయతీరం చేర్చిన మందకృష్ణ మాదిగ కి అలాగే కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు అణగారిన వర్గాలు సంపన్న వర్గాలు అన్నీ కూడా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ.ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ. దళిత సీనియర్ నాయకులు బూదాల విజయభాస్కరరావు. కాటం దేవయ్య.బూరు రవి.కలుమూరి కురుమయ్య. తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక అంశాలపై పట్టుసాధిస్తే ఫలితాలు రాబట్టొచ్చు

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి



**పటాన్ చెరు, మే 2, (ప్రజాదర్బార్):**

ఎంచుకున్న రంగంలోని మౌళిక అంశాలపై లోతైన అవగాహన ఏర్పరచుకుంటే, దానిపై సూక్ష్మ స్థాయిలో పరిశోధన చేపట్టి, మంచి ఫలితాలు రాబట్టవచ్చని ఐఐటీ ఖరగ్ పూర్ ప్రొఫెసర్ పీవీఎస్ఎన్ మూర్తి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో శుక్రవారం 'సూక్ష్మ నాళాలలో న్యూటోనియన్ కాని ద్రవ ప్రవాహంలో నిర్దేశిత ఔషధ లక్ష్యం - పీడన పల్సేషన్ ప్రభావం' అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అమ్మ కడుపులోని శిశువు ముందుగా శ్వాస తీసుకుంటుందని, ఆ తరువాత ఊపిరితిత్తులు, శ్వాస, అలా ఒక్కో అవయవం ప్రాణం పోసుకుని తమ విధిని తుది శ్వాస వరకు నిర్వస్తుంటాయని చెప్పారు. శ్వాస ఆగిపోయాక కూడా కొంతసేపు గుండె పనిచేసినా, తుది శ్వాస తరువాత ఆ ప్రాణిలో జీవం ఉండదన్నారు. ఓ అంశంపై ఇంత సూక్ష్మమైన వివేచన, అవగాహన ఏర్పరచుకోగలిగితే, ఆ తరువాత వివిధ అంశాలపై మనం చేపట్టే పరిశోధన మంచి ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ప్రొఫెసర్ మూర్తి తన ఆకర్షణీయమైన ప్రెజెంటేషన్ లో, రక్తనాళాలలో ద్రావణ వ్యాప్తి యొక్క సంక్లిష్టత, ముఖ్యంగా అయస్కాంత ఔషధ లక్ష్యం, దాని అనువర్తనాలపై దృష్టి పెట్టారు. ఎల్లిస్ మోడల్ తో సహా వివిధ నాన్-న్యూటోనియన్ ద్రవ నమూనాలపై ఆయన విశదీకరించారు. ద్రావణ వ్యాప్తి, మోడలింగ్ లో హై-ఆర్డర్ ప్రాముఖ్యతను వివరించారు. ద్రవాలని పీల్చుకోవడం, హెచ్చు తగ్గుల పీడనం, శరీర త్వరణం వంటి అంశాలు ద్రావణ వ్యాప్తి నమూనాలను గణనీయంగా ఎలా ప్రభావితం చేస్తాయో, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలకు ఆచరణాత్మక చిక్కులతో సహా ప్రొఫెసర్ మూర్తి తన పరిశోధనాంశాలను వివరించారు. ముఖ్యంగా, షీర్ ఒత్తిడి పరామితి అనంతం వైపు మొగ్గు చూపుతున్నందున, ఎల్లిస్ ద్రవ ప్రవర్తన న్యూటోనియన్ ద్రవాలతో కలుస్తుందని పరిశోధనాత్మకంగా నిరూపించారు. తొలుత, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రెజా అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేసి, సత్కరించారు. పలువురు అధ్యాపకులు అడిగిన పలు ప్రశ్నలకు ప్రొఫెసర్ మూర్తి వివరణాత్మక జవాబులిచ్చి, వారిని సమాధాన పరిచారు.



# చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి

60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు

ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు

అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది

చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం



**అమరావతి, ప్రజాదర్బార్ :**

ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ-అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జులు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది. దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం : సమస్యల్లో నలుగుతున్న ప్రజలు



**కొందుర్గు మే 02(ప్రజాదర్బార్):-**
గత ఏడాది జనవరి నెలాఖరున సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పంచాయతీ వ్యవస్థ తారుమారు అయింది. ప్రభుత్వం తాత్కాలికంగా ప్రత్యేక అధికారులను నియమించినా, వారు గ్రామాలపై పూర్తిస్థాయి దృష్టి పెట్టకపోవడం వల్ల పల్లెల్లో పారిశుధ్య పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. మిషన్ భగీరథ పైపుల లీకేజీలు, చెత్త సకాలంలో తొలగించకపోవడం, డ్రైనేజీల సమస్యలు ఇవన్నీ ప్రజల జీవితాలను దుస్థితిలోకి నెట్టాయి.

**పల్లెల్లో కానరాని ప్రత్యేక అధికారులు – ప్రజాపాలనకు గండికొట్టిన నిర్వాహకం**

ప్రతి ప్రత్యేక అధికారికి మూడు నుంచి నాలుగు పంచాయతీలు అప్పగించడంతో, వారు ఒక్కొక్క గ్రామానికి వారానికి ఒకసారి కూడా రావడం లేదు. తాము మాతృశాఖ బాధ్యతలతోనే బిజీగా ఉన్నామని పేర్కొంటూ, గ్రామ పాలన పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారు. దీంతో, పంచాయతీ కార్యదర్శులపై పూర్తి భారం పడుతోంది. వీరే అన్ని పనులను నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**స్థానిక ఎన్నికలు జరగక – పాలన గాడిలో పడడం లేదు**

స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాప్రతినిధుల లేమి తీవ్రమైంది. గతంలో సర్పంచుల ద్వారా అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా సాగేవి. ఇప్పుడు నిధుల లేమి, పాలనపై పర్యవేక్షణ లేక పోవడంతో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. 14 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాలేదు. కేవలం 15వ ఆర్థిక సంఘం నుంచి కేంద్రం ఇచ్చే నిధులకే పంచాయతీలు ఆధార పడుతున్నాయి. అవీ పరిమితమైనవి కావడంతో అత్యవసర సేవలు నిర్వహించలేని స్థితికి చేరుకున్నారు.

**నిధుల కొరత – గ్రామాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయి**

పారిశుధ్య కార్మికుల జీతాలు, పైపు లీకేజీ మరమ్మత్తులు, బోర్ల నిర్వహణ, ట్రాక్టర్ల వాయిదాలు, విద్యుత్ బిల్లులు మొదలైన నిత్య అవసర ఖర్చులకు నిధులే లేకపోవడం వల్ల, పంచాయతీలు అప్పు చేసి ఖర్చు చేస్తున్నాయి. ఒక్కో గ్రామపంచాయతీ లక్ష నుంచి రెండు లక్షల వరకూ అప్పు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేక అధికారులు ఖర్చు విషయంలో పూర్తిగా చేతులెత్తేయడం గమనార్హం.

**పరిష్కారం ఏమిటి...?**

ప్రస్తుతం గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా అస్తవ్యస్థం కాగా, ప్రజలకు కనీస సేవలు కూడా అందకపోవడం భయంకరమైన పరిణామంగా మారింది. దీనికి తక్షణ పరిష్కారం స్థానిక సంస్థల ఎన్నికలే. ప్రజాప్రతినిధులే గ్రామ సమస్యలకు ప్రత్యక్షంగా స్పందించి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లగలరు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం త్వరగా ఎన్నికలు నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన బృంగి పాఠశాల

### మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు

### ఏసీఆర్ బృంగి పాఠశాల కార్యదర్శి ప్రమీల చంద్రశేఖర్






**వికారాబాద్ జిల్లాప్రతినిధి,మే02(ప్రజా దర్బార్)**
విద్యార్థులకు పదవ తరగతి ఫలితాలు ఎంతో ముఖ్యమని,పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఏసీఆర్ బృంగీ పాఠశాల అత్యధిక ర్యాంకులు సాధించడం సంతోషమని ఏసీఆర్ బృంగి పాఠశాల కార్యదర్శి ప్రమీల చంద్రశేఖర్ అన్నారు. బృంగీ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఆమె పాఠశాలలో సన్మానించారు. పదవ తరగతి పాఠశాలలో 600 మార్కులకు గాను టీ. హర్షిత రెడ్డికి 578, ఏ.హర్ష్రప్రియ 576,జి మణిదీప్ 575,ఎన్,సమీక్ష 573,పి.మిత్ర 572 మంది సాధించారు.570 కి పైగా 5 మంది విద్యార్థులు,560 కి పైగా 11 మంది విద్యార్థులు,550 కి పైగా 22 మంది విద్యార్థులు,500 కి పైగా 60 మంది విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా ఏ ప్రమీలచంద్రశేఖర్ మాట్లాడుతూ... పాఠశాల ప్రారంభించి 23 సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ప్రతి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని గుర్తు చేశారు. పాఠశాల లో చదివిన విద్యార్థులు అనేక రంగాలలో డాక్టర్లు గా, ఇంజనీర్లు గా ప్రభుత్వ ఉద్యోగాలలో విదేశాలలో స్థిరపడ్డారన్నారు. ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం అన్నారు. మారుతున్న విద్యానుసారం ఐఐటీ పౌ%శీ%డేషన్ కూడా ఇస్తున్నామని, గత సంవత్సరం నుండి నూతనంగా సీబీఎస్ ఈ పాఠశాలను ప్రారంభించమని, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అధ్యాపక బృందాన్ని అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, రమాదేవి, శివప్రసాద్ ,మహేందర్, మహేష్, ప్రతాప్, వెంకట్, రహిమా, స్వర్ణలత, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అన్యాయం..!!

### - సిపిఎం ఆధ్వర్యంలో గుండెపుడి పంచాయతీ కార్యాలయం ముట్టడి



**జూలూరుపాడు మే 02(ప్రజాదర్బార్)**
జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి గ్రామపంచాయతీలో అర్హులకు ఇందిరమ్మ గృహాలు ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాలను అప్లై చేసుకున్నటువంటి ప్రజలందరూ భారీ సంఖ్యలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టయించడం జరిగింది ఈ ముట్టడి కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికలో అర్హులకుఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా, అనర్హులకు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు అదేవిధంగా రామచంద్రపురం వీరభద్రపురం గ్రామాలకు సంబంధించి ఒక్క లబ్ధిదారున్ని కూడా ఎంపిక చేయకపోవడం ఇందిరమ్మ కమిటీని గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లు ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందిఅన్నారు అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి కూడా సమయపాలన పాటించడం లేదని ప్రజలకు వారధిగా ఉండవలసిన పంచాయితీ కార్యదర్శి సమాధానం చెప్పడంలో నిర్లక్ష్య వైఖరి కనబరుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజమైన పేదలకు ఇల్లు ఇస్తామని ప్రజలను నమ్మబలికి నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లును ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు ఇకనైనా ప్రభుత్వ అధికారులు పంచాయతీలో నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ టిఆర్ఎస్ మండల నాయకులు సీతాకుమారి సిపిఎం నాయకులు వి చందర్ రావు బానోత్ మధు గార్లపాటి వెంకట పద్దంసుగుణ కనకరత్నం ఇల్లంగి సీతారాములు రామచంద్రపురం శాఖ కార్యదర్శి నరసింహ రావు భూక్యా సురేష్ మరియు గ్రామ పంచాయతీలోని అధిక సంఖ్యలో ప్రజలు గ్రామపంచాయతీ యువకులు పాల్గొన్నారు.




# వేసవి శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**దండేపల్లి, మే 2(ప్రజా దర్బార్):**
వేసవి శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య కోరారు.దండేపల్లి ఉన్నత పాఠశాలలో ఎర్పాటు చేసిన వేసవి శిక్షణ శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదిహేను రోజులు వ్యక్తిగత నైపుణ్యం, సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరెందుల శ్రీనివాస్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిల్కమర్రి గ్రామంలో 'ఆడపిల్ల అంజమ్మ' వీధి నాటకానికి ఘన ఆరంభం

### -మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ నుండి రూ.10,000 విరాళం

### - వీధినాటకాలు మన చరిత్రను మనకు గుర్తు చేస్తున్నాయి - అంజయ్య యాదవ్




**షాద్ నగర్ మే 02(ప్రజాదర్బార్):-**
ఫరూఖ్‌నగర్ మండలంలోని చిల్కమర్రి గ్రామంలో బుధవారం రాత్రి 'ఆడపిల్ల అంజమ్మ' అనే వీధినాటకానికి ఘనంగా ప్రారంభం కలిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రూ.10,000 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అంజయ్య యాదవ్, "వీధినాటకాలు మన చారిత్రక సాంస్కృతిక విలువలను కొత్త తరం ముందు ఉంచే గొప్ప వేదిక" అని తెలిపారు. గ్రామస్థాయిలో ఈ తరహా నాటక ప్రదర్శనలను అభినందిస్తున్నట్టు తెలిపారు. నాటక కళాకారులు అంజయ్య యాదవ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంటే శ్రీశైలం, డిప్యూటీ సర్పంచ్ సత్యం యాదవ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఆనంద్, నాయకులు గొల్ల శ్రీశైలం, శ్రీశైలం బాల్ రాజ్, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కీలకంగా మారనున్న కులగణన

### ఓబీసీ మోర్చ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి.శివకుమార్



**రాజేంద్రనగర్ మే 02(ప్రజా దర్బార్)**
కులగణనపై కేంద్రం క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణయమని ఓబీసీ మోర్చ రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బి. శివకుమార్ అన్నారు.ఎన్నో ఎండ్లుగా కులగణన కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు శుభపరిణామం అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. దేశ చరిత్రలో నిలిచే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటు కులగణనను శాస్త్రీయంగా చేపట్టే చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం హర్షనీయం అని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కీలకంగా మారనుందన్నారు. త్వరలో జనాభా లెక్కలతో పాటు కుల గణనను చేపడతామని దేశవ్యాప్తంగా కులాల లెక్కలు తీయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల అసలు వాస్తవాలు వెలుగు చూస్తాయన్నారు. ఇప్పటికే పలు మార్లు దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణనను చేపట్టాలన్న విన్నపాన్ని కేంద్రానికి సమర్పించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ఆయా రాష్ట్రాల్లో జరుగుతున్న కుల గణనలు,సర్వేలు గందరగోళంగా ఉండటంతో కొన్ని కులాలకు అన్యాయం జరుగుతోందన్నారు. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయం ప్రకారం పారదర్శకంగా చేపట్టే ప్రక్రియ వలన రాష్ట్రాల వారీగా ఖచ్చితమైన లెక్కలు లభిస్తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కీలక నిర్ణయం మోదీ ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమన్నారు.

# ఫోన్ అప్పగింత

**దండేపల్లి, మే 2(ప్రజా దర్బార్) :**
దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన బిళ్ళకూరి సాయి అనే వ్యక్తి పోగొట్టుకున్న ఫోన్ ను అప్పగించినట్లు దండేపల్లి ఎస్సై తహసీనోద్దీన్ తెలిపారు. సాయి 26.03.2025 రోజున గూడెం నుండి నుండి దండేపల్లికి వెళుండగా తన ఐక్యూ జ్ 9ఎస్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే వెళ్లి పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇవ్వగా ఇట్టి దరఖాస్తును సిఇఐఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేసి రికవరీ చేసి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై వివరించారు.



# నూతన తహశీల్దార్‌గా ఎం.నరేందర్ బాధ్యతలు స్వీకరణ



**దేవరకొండ (కొండ మల్లేపల్లి), మే 2, (ప్రజాదర్బార్):**
కొండ మల్లేపల్లి మండల నూతన తహశీల్దార్ గా ఎం.నరేందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన ఎం.డి. అన్వర్ హుస్సేన్ అడవిదేవులపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి, శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ ఎం.నరేందర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన



**దండేపల్లి, మే 2(ప్రజా దర్బార్) :**

దండేపల్లి మండలం లో రాజీవ్ యువ వికాసం కోసం చేసుకున్న దరఖాస్తులను ఎస్సీ కార్పొరేషన్ ఇడి దుర్గప్రసాద్,డిఆర్డిఓ కిషన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం పరిధిలో అర్హత పొందిన అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియను పరిశీలించి, ప్రక్రియను వేగవంతం చేయాలని వారు సూచించారు. అలాగే బ్యాంకర్లతో త్వరలోనే సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాగర్లమూడి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బాపూజీ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 2 :**

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్ లోని బాపూజీ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సిహెచ్ కార్తీక్. 579. ప్రేమ్ దేవి. 577. బి జోష్న 574. టి లాస్య 569. అస్త శర్మ 562. 500కు పైగా 46 మంది విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించారు ఈ సందర్భంగా గురువారం బాపూజీ హై స్కూల్ కరస్పాండెంట్ ఎన్ ప్రభాకర్ రావు. మాట్లాడుతూ ఆ పాఠశాల విద్యార్థులు మేము అనుకున్న దానికంటే ఎక్కువ మార్కులు తెచ్చుకున్నారని అన్నారు వారి తల్లిదండ్రులు కలలు కన్న కలలను నిజం చేశామన్నారు విద్యార్థులు ఇంత మంచి మార్కులు సాధించడం గౌరవంగా ఉందన్నారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీని ఆయన నివాస కార్యాలయంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ విద్యార్థులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యను ఇష్టంగా చదవాలని కష్టంగా చూడకూడదని ఎప్పుడైతే విద్యను ఇష్టంగా చదువుతాము అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి

### -ఉత్తీర్ణత శాతం పెరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి

### -సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి



**పినపాక, మే 02, ప్రజాదర్బార్:**

మణుగూరు, పిన పాక మండల పరిధిలో ఇటీవల విడుదలైన ఇంటర్, పదో తరగతి ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులను సప్లమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు విద్యాశాఖ అధికారులు నిపుణులైన ఉపాధ్యాయులతో ప్రత్యేక సెంటర్ ను ఏర్పాటుచేసి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సామాజిక కార్యకర్త కర్నె రవి విద్యాశాఖ అధికారులను కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలలో, పాఠశాలలో ఇంటర్ మరియు పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక సెంటర్ ను ఏర్పాటు చేసి ఫెయిలైన విద్యార్థులతో పాటు ఇంప్రూవ్‌మెంట్ రాయాలనుకునే వారికి ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలన్నారు. మొదటి సంగ్రహణాత్మక ఫలితాల ఆధారంగా విద్యార్థుల ఏ, బీ, సీ వర్గీకరణ చేసి, సీ-గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక బోధన ద్వారా వారి ప్రతిభను మెరుగుపరిచి పదవ తరగతి పాస్ అయ్యేలా చూడాలని కోరారు. అనేక కారణాల వలన తరుచూ పిల్లలు పరీక్షలకు గైర్హాజర్ అయి చదువుకుదూరం అవుతున్నారని, పిల్లలందరినీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు అడప్షన్ చేసుకొని పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి వచ్చే నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి నుండే జీవితానికి తొలిమెట్టు మొదలవుతుందని ఇక్కడే జీవిత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని కష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ భయం లేకుండా అనుకున్నది సాధించాలనే పట్టుదల ఉండాలని, ఈ మూడింటితో ఏదైనా సాధించవచ్చని రవి పేర్కొన్నారు. విద్యార్థులకు ఆటలు, స్నేహితులు ఉండాలి కానీ దేనికి ఇచ్చే సమయం దానికి ఇచ్చి చదువుపై శ్రద్ధ వహించాలని సప్లిమెంటరీ ఫలితాలతో కష్టపడి చదువుకొని ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకొని తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. అలాగేదప్రత్యేక తరగతులకు హాజరయ్యే దూర ప్రాంత విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు అల్పాహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" ఉద్యమానికి శుభారంభం

### చౌదరిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చలివేద్రంపల్లి రాజు నేతృత్వంలో భవిష్యత్ కార్యాచరణకు బలమైన అడుగులు

**కొందుర్గు మే 02(ప్రజాదర్బార్):-**

జిల్లేడు చౌదరిగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్, కేషంపేట మాజీ జడ్పీటీసీ విశాల శ్రావణి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు రజిత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొమ్ము కృష్ణ తదితరులు హాజరయ్యారు.

**జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్**

**ఉద్యమ లక్ష్యం ఏమిటి?**

ఈ కార్యక్రమం ద్వారా మానవ హక్కులు, రాజ్యాంగ విలువలు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశ నిర్మాణంలో గాంధీజీ, అంబేద్కర్ గార్ల పోషించిన కీలక పాత్రను యువతలోకి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశం.

**ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

ఈ ఉద్యమాన్ని మండల స్థాయిలో సక్రమంగా అమలు చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించారు. ఈ కమిటీ అధ్యక్షులు, సభ్యులు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. గ్రామస్థాయిలో కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక బాధ్యతలు కూడా అప్పగించారు.

**యువ నాయకత్వానికి ప్రోత్సాహం**



ఈ సమావేశంలో మండల యరాత్ అధ్యక్షులు, ప్రతి గ్రామ యూత్ నాయకులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు పాల్గొన్నారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఒకత్వం - రాజ్యాంగం - హక్కుల పరిరక్షణే మా ధ్యేయం**

కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ప్రతి గ్రామం లో ఈ ఉద్యమం ప్రతిధ్వనించాలి. రాజ్యాంగాన్ని కాపాడే మన బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మండల కాంగ్రెస్ పార్టీ దిశానిర్దేశకంగా, ప్రజల మధ్య నూతన చైతన్యం రగిలించేందుకు ముందడుగు వేసినట్లు స్పష్టమైంది.

# పంచాయతీ సెక్రెటరీని నిలదీసిన మహిళలు..!!

### అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళులు ఇవ్వాలని డిమాండ్..

### అనర్హుల పేర్లను తొలగించాలని, మంచినీటి సమస్య పరిష్కరించాలి

### సీపీఎం, సీపీఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ఆందోళన



**జూలూరుపాడు మే 02(ప్రజాదర్బార్)**


జూలూరుపాడు మండల పరిధిలోని గుండెపుడి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అనర్హుల పేర్లు తొలగించాలని, గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య ను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు చోటు. చేసుకుంటున్నాయని సిపిఎం, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అర్హులకు అన్యాయం జరిగిందని గ్రామ పంచాయతీ కార్యదర్శిని స్థానిక మహిళలు నిలదీశారు. గ్రామంలో ఇల్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికార పార్టీ నాయకులకు డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సైతం ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిన వివరాలు నమోదు చేసుకొని కనీస విచారణ చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరిగుతుందని ఎమ్మెల్యే చెప్పినా న్యాయం మాత్రం జరగడం లేదని ఆరోపించారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన నిరుపేదలకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. వేసవిలో కనీసం మంచినీరు సరఫరా చేయలేని ఎమ్మెల్యే ఎందుకని, కలెక్టర్ ఎందుకని వివిధ అధికారులు ఎందుకని ప్రశ్నించారు.

# సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న కోడిగుడ్డు ధర

### ఒక్కో గుడ్డు ఎంతకు చేరిందంటే రూ.6.50 పైసలు

**కొత్తూరు, మే 2( ప్రజా దర్బార్):**

రోజురోజుకూ కోడిగుడ్డు రేటు విపరీతంగా పెరిగిపోతోంది. ఒకవైపు కూరగాయలు ధరలు మండిపోతుంటే.. మరోవైపు కోడిగుడ్డు రేటూ సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. హోల్ సేల్ మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ,5,50 పైసలు పలుకుతుంది. దీంతో రిటైల్ మార్కెట్‌లో రూ,6.00 ల నుంచి రూ,6,50.వరకూ బిక్రయిస్తున్నారు. ప్రస్తుతం కోడిగుడ్డు కొనాలంటేనే ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రానున్న రోజుల్లో వీటి ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. గుడ్డు వినియోగం పెరగడం, కేకుల తయారీకి గుడ్లను పెద్దఎత్తున వినియోగించనున్నారు. ఈ నేపథ్యంలో రేట్లు మరింత పెరిగి ఆకాశాన్ని అంటే అవకాశం ఉంది. అలాగే కోళ్ల దాణా రేట్లు, రవాణా ఖర్చులు, గుడ్ల ఉత్పత్తి సైతం వీటి ధరను ప్రభావితం చేస్తాయని పౌల్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో ఒక్కో కోడిగుడ్డు ధర రూ,7లు పలికింది. ఏప్రిల్ నెల వచ్చే సరికి ఏకంగా గుడ్డుకు రూ,2,50 పైసల నుంచి రూ,3 వరకూ తగ్గి రూ,4 నుంచి రూ.4,50 వరకూ ధర పలకింది. మే నెలలో రూ,5 నుంచి రూ,5,50కు గుడ్డు ధర చేరింది. ఎప్రిల్ నెల వచ్చే సరికి రూ,6 నుంచి రూ.6.50కు చేరుకుని సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.వేసవి కాలం కావడంతో కోళ్ల ఆరోగ్య ప్రభావితం కావడం, కోడిగుడ్ల ఉత్పత్తి తగ్గడం కేకుల వినియోగం పెరగడం వంటి పలు కారణాలతో రేట్లు



పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ వీటి వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. దీంతో రేట్లు కొండెక్కి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి..

# రాజకీయ నాయకులు అంటే అభివృద్ధికి కారకులుగా ఉండాలి కానీ అభివృద్ధి నిరోధకులుగా ఉండొద్దు

### మైసమ్మ నగర్ సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే 2 :** జగద్గిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ నందు 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతో ముఖాభివృద్ధిగా అభివృద్ధి పరచామని, నియోజకవర్గాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరుస్తామని అన్నారు. నేటి కాంక్రీట్ జంగల్ లో ఆడుకోవడానికి సరైన వసతులు, సదుపాయాలు లేక పిల్లలు, పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి గత ప్రభుత్వ హయాంలోని దాదాపు మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులకు శంకుస్థాపన చేసి ఇటీవల ప్రారంభోత్సవం నిర్వహించామన్నారు. కానీ కొందరు నాయకులు ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, నాయకులంటే అభివృద్ధి కారకులుగా ఉండాలి కానీ అభివృద్ధి నిరోధకులుగా ఉండొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వేణు యాదవ్, హనుమంత్, జమేదార్ సంతోష్,, బాబు గౌడ్, అజయ్, బ్రహ్మానంద చారి,పాపిరెడ్డి, వివేక్, మల్లేష్ గౌడ్, దాసు, ప్రభాకర్, బండ మహేందర్, నాని, గిరి, మైసమ్మ నగర్ బి బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప గుప్తా, జనరల్ సెక్రెటరీ బండారి రవీందర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి హై మరియు సిద్ధార్థ పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో

# ఉచిత వేసవి శిక్షణ శిబిరం ( సమ్మర్ క్యాంప్ ) ప్రారంభం



**ప్రజాదర్బార్, కరీంనగర్:**

నగరంలో సీతారాంపూర్ లోని ఐ వి హై పాఠశాలలో మరియు సిద్ధార్థ పాఠశాలలలో వేసవి కాల శిక్షణ శిబిరం ( సమ్మర్ క్యాంప్ ) ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి ,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మాట్లాడుతూ మారుతున్న వ్యవస్థను దృష్టిలో పెట్టుకొని కంప్యూటర్ పరిజ్ఞానంతో కూడిన మెరుగైన విద్యను విద్యార్థులు అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు అందుతాయని వారు పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ పసుల మహేష్ మాట్లాడుతూ పలు సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన మెరుగైన విద్యను అందించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డిప్లమా కంప్యూటర్ అప్లికేషన్ శిక్షణను 30 రోజులు ఉచితంగా బోధించడం జరుగుతుందని దీనిలో భాగంగా, ఎమ్మెస్ వర్డ్, ఎక్సెల్, నోట్, ఎమ్మెస్ ఆఫీస్, పవర్ పాయింట్, ఫోటోషాప్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు మొదలగునవి . సృజనాత్మకతతో మరియు నైపుణ్యంతో ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందని, తదుపరి విద్యార్థులు ఎంతవరకు నేర్చుకున్నారు అనేది లాస్ట్ ఎగ్జామ్స్ కలిమినేషన్ కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. దాదాపు 80 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఇంకా సోమవారం వరకు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు.

## విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు,

# ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

**ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానంలో మీడియా రంగం, పాత్రికేయులు**

**సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం**

**తెలంగాణప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నాసత్యనారాయణరెడ్డి**



**ప్రజాదర్బార్, కరీంనగర్ :**

ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం, లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. విశ్వమంతట సమాచారాన్ని ప్రసారం చేసిన మొట్టమొదటి కమ్యూనికేటర్, దివ్య జర్నలిస్ట్ నారద మహర్షి యేనన్నారు. నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడుగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద మహర్షి యొక్క ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలియజేయడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్తంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియా రంగం , పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ముఖ్యంగా పత్రికా రంగంలో పని చేసేవారు సమాజ బాధ్యత, జాతీయ భావాలు కలిగి ఉండడం అత్యంత అవసరమని చెప్పారు. వృత్తి నిబద్ధతతో, ఆత్మవిశ్వాసంతో పని చేసే పాత్రికేయుల ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.

వేగంగా మార్పు చెందుతున్న ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధతతో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. నిరంతరం లోకసంచారం చేస్తూ ఆయా ప్రాంత విశేషాలను అందరికీ తెలుపుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి ఎవరి ద్వారా పరిష్కరించవచ్చు వాళ్ళ దృష్టికి తీసుకు వెళ్తూ సమాజాన్ని సన్మార్గంలో నడిపిన దేవర్షి నారదుడి లాగే సమాజ హితం కోసం నేటి పాత్రికేయులు పనిచేసి, మీడియా శక్తిని చాటి చెప్పాలన్నారు.

సత్యం, కచ్చితత్వం, నిష్పాక్షికత అనేవి జర్నలిజం నీతికి మూల స్తంభాలుగా నిలుస్తాయన్నారు. ఆ దిశలో సమాజ శ్రేయస్సు కోసం పాత్రికేయ రంగాన్ని సేవా మార్గంగా ఎంచుకొని తమ రచనలు, వ్యాఖ్యానాల ద్వారా ప్రజల్లో , సమాజంలో చైతన్యం కోసం నిత్యం కృషి చేస్తున్న పాత్రికేయులు చరిత్రలో నిలిచిపోతారన్నారు.

సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో కీలకపాత్ర సమాచార రంగానిదేనని, అలాంటి సమాచార వ్యవస్థలో పనిచేస్తున్న పాత్రికేయులందరూ గొప్ప వారన్నారు. ఇట్టి సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య, గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్, విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ నాతోపాటు కరీంనగర్ జిల్లా వివిధ పత్రికల రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, యూట్యూబ్ స్టాఫ్ రిపోర్టర్లు, కెమెరామెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గంలో

# చిల్లర రాజకీయాలకు తెరలేపిన బిజెపి నాయకులు

**ఎల్బీనగర్ ప్రజలు కాంగ్రెస్ బిజెపిల రహస్య బంధాన్ని గమనిస్తున్నారు - అరవింద్ రెడ్డి**



**ఎల్బీనగర్ మే 2(ప్రజా దర్బార్)**

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషి వల్ల 1.95 కోట్ల నిధులతో ఎన్జీవోస్ కాలనీ లైబ్రరీ గ్రౌండులో గ్రంథాలయం నిర్మాణం కోసం గురువారం శంఖుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న నేతలు ప్రతిఘటించకుండా ఆతరువాత సాయంత్రం ఆ శిలాఫలకంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేరు చిన్న అక్షరాలతో పెట్టారనే నెపంతో పథకం ప్రకారం వాళ్ళ అనుచరవర్గాన్ని తీసుకెళ్ళి శిలాఫలకాన్ని కూలగొట్టడం బిజెపి నాయకుల చిల్లర రాజకీయాలను ఎల్బీనగర్ ప్రజలు గమనిస్తున్నారని బియన్ రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి అన్నారు. ఎన్నో రోజులుగా ఈ పనులకు ఆటంకాలు కలిగిస్తూ వస్తున్నా ఎట్టకేలకు పనులు ప్రారంభం అయితే ఓర్వలేక మరోసారి పనులకు ఆటంకం కలిగించేటట్టు చేస్తున్న ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల మంత్రివర్యులు శ్రీధర్ బాబు కొన్ని పనులకు ప్రారంభించడానికి ఎల్బి నగర్ కి వచ్చి ఆ శిలాఫలకాలలో స్థానిక ఎమ్మెల్యే గారి పేరు కూడా కింద చిన్న అక్షరాలతో ఎక్కడో ఉంది అయినా కాని మంచి మనస్సుతో కలిసిపోయి మంచి వాతావరణంలో ప్రారంభోత్సవాలలో పాల్గొన్నామె తప్ప గొడవలకు దిగలేదని ఆయన గుర్తు చేశారు. డివిజన్లోని బిజెపి నాయకుడి తప్పిదం వల్ల శిలాఫలకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు మరియు మంత్రి పేరు ఉన్న శిలాఫలకాన్ని పలగొట్టడం పట్ల కాంగ్రెస్ నాయకులు సైతం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆయన పగులగొట్టింది ఒక్క శిలాఫలకాన్నే కాదు ఎల్బి నగర్ నియోజక వర్గం 6 లక్షల ఓటర్ల మనోభావాలను, కాబట్టి ఇక్కడ ఉన్నట్టు వంటి కాంగ్రెస్ నాయకులు మధుయాష్కి గౌడ్ గారు స్పందించి తక్షణమే సదరు కార్పోరేటర్ పై ప్రభుత్వ ఆస్తి ధ్వంసం నేరం కింద నాన్ బేయిలబుల్ సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని లేదంటే ఎల్బినగర్ లో కాంగ్రెస్, బిజెపి కార్పోరేటర్ల మధ్య ఉన్న సంబంధం నిజమని, మీ ప్రోత్సాహం, ప్రోత్భలంతోనే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అందరు భావిస్తున్నారనేదే నిజం అవుతుందని దీనిపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్తామని ఆయన అన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మే 2 (ప్రజా దర్బార్):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ జనాభా లెక్కలతో పాటుకుల గణన చేపట్టాలని మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నందుకు పాలాభిషేకం చేశామన్నారు కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదని మోడీ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రతి కులస్తులు స్వాగతిస్తున్నారని కుల గణన సమ్మిళిత వృద్ధి వేగం గా పుంజుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుత్తికొండ రాంబాబు. కొత్త శ్రీనివాస్. శీలం శ్రీనివాస్. గురుకుంట్ల సాంబయ్య.



ఆరెల్లి శ్రీనివాస్. ఎండి షఫీ. కంకణాల సురేందర్ రెడ్డి. నల్ల లింగారెడ్డి. తాళ్ల లావణ్య. మురాహరి గోపాల్. తడిగొప్పుల రమేష్. వలసాని సునీల్. ఇంగిలే రమేష్. పుట్ట శ్రీధర్. స్వామి దాస్. పల్లబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'టీఆర్పీఎస్' మండల అధ్యక్షుడిగా

# సామల మధుసూదన్ ప్రమాణస్వీకారం..!



**శాయంపేట, మే2, ప్రజాదర్బార్ :**

శాయంపేట మండల కేంద్రంలోని ఎస్వీకే ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో 'టీఆర్పీఎస్' శాయంపేట మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. పద్మశాలి సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని అన్నారు. పద్మశాలి కులస్తులు, కార్మికుల సమస్యలు, హక్కుల కోసం పోరాడుతానని ఈ సందర్భంగా తెలిపారు. పద్మశాలి కార్మికులకు ప్రభుత్వం నుండి పద్మశాలి కులస్తుల కోసం వచ్చే ఎలాంటి పథకాన్నైనా కూడా వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు.

## ప్రజాసేవ కార్యక్రమాలు చేయడంలో

# పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు



**ఆసిఫాబాద్, ప్రజాదర్బార్:–**

ప్రజాసేవ కార్యక్రమాలను చేయడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని జిల్లా ఎస్పీ చిత్తారంజన్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరు వాటర్ ఫిల్టర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వివిధ వైద్య చికిత్సల నిమిత్తం వచ్చే రోగుల కోసం మరియు వైద్య సిబ్బంది కోసం ఆర్వో వాటర్ ఫిల్టర్ మరియు ఫ్రిడ్జ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు డివిజన్లోని ప్రతి మండల కేంద్రంలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు చలివేంద్రం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రవీందర్, ఎస్సైలు అంజన్న ,ప్రశాంత్ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా

# కొనాల గంగారెడ్డి

**బాన్సువాడ ప్రతినిధి : ప్రజాదర్బార్.**



బిజెపి పట్టణ అధ్యక్షుడిగా పాత బాన్సువాడకు చెందిన కొనాల గంగారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, బిజెపి బాన్సువాడ నియోజక వర్గం ఇంచార్జ్ ఎండల లక్ష్మీనారాయణ, బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని ప్రజల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాల వద్ద

# పటిష్టమైన భద్రత

**ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**జిల్లాలోని ఏడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 2087 మంది అభ్యర్థులు**



**నల్లగొండ మే 02 (ప్రజా దర్బార్)**

ఈ నెల 4వ తేదీన జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు.నల్లగొండ జిల్లాలో మొత్తం 2087 మంది పరీక్షకు హాజరు కానున్నారని వీరికి జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 4 పరీక్ష కేంద్రాలు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటు చేయగా,ఎన్జీ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, కేంద్రీయ విద్యాలయాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ లో పొందుపరిచిన విధంగా పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.

## ఒప్పంద పద్ధతిన
# పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్**



**ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:–**

రైసింగ్ అండ్ ఆక్సిలరేటింగ్ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఈ. కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో ఒప్పంద పద్ధతిన పోస్టులు భర్తీ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలు తెలిపారు. ర్యాంప్ పథకం ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రంగాల అభివృద్ధికి, మార్కెట్, సాంకేతిక ఆధునికరణ పెంపొందించడానికి కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో ఏర్పాటు చేసిన సంస్థ అభివృద్ధి కేంద్రంలో మేనేజర్, సహాయ మేనేజర్ పోస్టులను సృష్టించి, ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు ఆన్లైన్ లో www.nimsme.gov.inవెబ్ సైట్ లో సంప్రదించాలని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మే 20న హైదరాబాద్
# ఇందిరా పార్క్‌లో మహా ధర్నా

**ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని రామ రాజేష్ ఖన్నా పిలుపు**



**హన్మకొండ ప్రజాదర్బార్ మే 2:**

జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... 20 మే 2025 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హైదరాబాద్ ఇందిరా పార్క్ లో మహా ధర్నా కార్యక్రమాన్ని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది.

## శానబోయిన అశోక్‌ను
# సన్మానించిన మంత్రి సీతక్క

**"శ్రమ శక్తి" అవార్డు పొందడం సంతోషంగా ఉంది**

**కాంగ్రెస్ నాయకుడు శానబోయిన అశోక్**



**ములుగు, మే 02(ప్రజాదర్బార్):**

ములుగు మండలం ఇంచెర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు శానబోయిన అశోక్ ను. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క"శ్రమ శక్తి" అవార్డు వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శానబోయిన అశోక్ మాట్లాడుతూ 'మా ధైర్యం–మా బలం "మా ప్రియతమ నాయకురాలు రాష్ట్ర మంత్రి సీతక్క నాకు మంత్రి క్యాంపు కార్యాలయంలో శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని, మంత్రి సీతక్కకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము "శ్రమ శక్తి" అవార్డు గ్రహీత శాన బోయిన అశోక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండలం ప్రధమ స్థానంలో
# పేదింటి విద్యార్థిని



**ప్రజాదర్బార్ మోతె, మే2**

పదవ తరగతి ఫలితాలలో పేదింటి బిడ్డ ప్రథమ స్థానం సాధించింది. మోతె మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామానికి చెందిన ఉబ్బపల్లి మధుసూదన్, ఉమా (లేటు)ల సంతానమైన భవ్యశ్రీ ఎస్సీ (మాదిగ) దళిత కుటుంబంలో జన్మించింది. సొంత గ్రామమైన తుమ్మగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ. పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకుగాను516 మార్కులు సాధించారు. మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. కుటుంబ నేపథ్యం తల్లిదండ్రులు ఉబ్బ పెల్లి మధుసూదన్ ఉమా(లేటు )కూలి పని చేసుకుంటూ భవ్య శ్రీ ని చదివించారు. గడచిన 11 నెలల క్రితం తన తల్లి చనిపోయినప్పటికీ బాధను హృదయంలో దాచుకొని కన్నీటిని దిగమింగుకొని లక్ష్యం వైపు అడుగులు వేసింది భవ్యశ్రీ ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా తన చదువుకున్న పాఠశాలకు సొంత గ్రామానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావడంతో గురువులు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




**ఆసిఫాబాద్ ప్రజాదర్బార్:–**

భూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సి సి ఎల్ ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, గృహ నిర్మాణ శాఖ ఎం.డి. గౌతమ్, వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ క్రిస్టియానో జెడ్ చంగ్తు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, నీట్ పరీక్షలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై మొదటి విడతగా రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి వివిధ రకాల సమస్యలపై అర్జీలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇంకా రాష్ట్రంలోని 28 జిల్లాలలో జిల్లాకు ఒక మండలంలో ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. జూన్ 2వ తేదీ వరకు పైలట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా జరిగే రెవెన్యూ సదస్సులలో దాదాపు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు సక్రమంగా జరిగేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమిలేని అర్హులైన నిరుపేదలు ఉన్నట్లయితే పట్టాలు ఇచ్చేందుకు సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు పరిష్కరించడంతో పాటు భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్లతో పూర్తి చేయాలని తెలిపారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే కేంద్ర ప్రభుత్వ నిధులు రావని లబ్ధిదారులకు వివరించి నిర్ణీత ప్రదేశంలో ఇల్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటి వరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, మిగతా వాటి ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు తమకు అందిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనర్హులను తొలగించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 4వ తేదీన నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, రాష్ట్రంలోని 24 జిల్లాలలో 190 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 507 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలో భాగంగా పైలట్ మండలముగా జిల్లాలోని పెంచికల్పేట్ మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ఈ నెల 5వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో బృందాలను నియమించి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని, నిర్ణీత నమూనాలు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభకు 2 రోజుల ముందే గ్రామాలలో ప్రజలందరికీ తెలిసే విధంగా టామ్ టామ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అందించిన జాబితాలో అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందని, 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నిరంతర విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సిబ్బంది నియామకం, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, నీట్ పరీక్ష సమన్వయకర్త లక్ష్మీనరసింహ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మే 4 న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**ములుగు, మే 02 (ప్రజాదర్బార్):**

ములుగు జిల్లాలో రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం 04.05.25 న ములుగు జిల్లా కేంద్రం లోని బస్టాండ్ ని అత్యాధునిక న్యూ మోడ్రన్ బస్టాండ్ గా నిర్మించడానికి భూమి పూజ చేసేందుకు జిల్లాకు విచ్చేస్తున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృది మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,కార్యకర్తలు గట్టమ్మ దేవాలయం నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలకాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవీందర్ కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు వంగర వి యాదవ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రేగ కళ్యాణి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మార్గొడ్ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ భాషా మహమ్మద్ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా ఎటు నాగారం మండల పార్టీ అధ్యక్షుడు చిట మట రఘు ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింత నిప్పుల బిక్షపతి జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగణన, కులగణన చారిత్రాత్మక నిర్ణయం

**కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

**బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు**



**పరిగి,మే 02(ప్రజాదర్బార్)**

కేంద్ర ప్రభుత్వం జనగణన, కుల గణన చేపడతామని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు పేర్కొన్నారు. కేంద్రమంత్రివర్గ నిర్ణయంపై హర్షం వ్యక్తంచేస్తూ వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన, కులగణనతో దేశంలోని అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేంద్రం నిర్ణయానికి ప్రజలు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ మాత్రం ఈ విజయం తమదే అంటూ గొప్పులు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. 60 ఏళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ కులగణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణన, జనగణనలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉండే భారతీయులందరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఘణపూరం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రాం చౌహాన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, బిజేపి మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్, సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు, పోమాల నరేష్, పెరమళ్ళ వెంకటేష్, యువ మర్చ నాయకులు శ్రీశైలం, ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, బిజ్జారం రామచంద్రయ్య, కార్యదర్శిలు మంచమోని రామకృష్ణ, సుంకు మల్లేశం, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మహేష్ నాయక్, రాజేందర్ నాయక్, పుట్టపాటి ఆంజనేయులు, బాయ్ గాడి వెంకటేష్, ధనుంజయ్,పర్వతపురం కృష్ణయ్య, శివ, చెన్నయ్య, నీరటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రెమెడియం లైఫ్ కేర్
# లిమిటెడ్‌కు బీఎస్ఈ ఆమోదం

**హైదరాబాద్, మే 02 (ప్రజా దర్బార్) :**

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) నుంచి ఆమోదం పొందిన రెమెడియం లైఫ్కేర్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూను ప్రారంభించినట్లు రెమెడియం లైఫ్ కేర్ ఎండీ ఆదర్శ్ ముంజాల్ గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వారు మాట్లాడుతూ రైట్స్ ఇష్యూ గత నెల 30న ప్రారంభమైన రైట్ ఇష్యూ మే 14న ముగుస్తుందని అన్నారు. కంపెనీలో తమ వాటాను పెంచుకోవడానికి ఇన్వెస్టర్లకు ఇది అద్భుతమైన అవకాశాన్ని కల్పి స్తుందని తెలిపారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక

SATURDAY, 3 MAY 2025

# గ్రామ గ్రామాన తెదేపా జెండా ఎగరేస్తాం

### రుద్రవరం యాదగిరి

### పలు గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరించిన నాయకులు





**చిట్యాల మే 02 (ప్రజా దర్బార్)**

గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి అన్నారు.శుక్రవారం నాడు చిట్యాల మండలంలోని వట్టిమర్తి,గుమ్మల బావి, వని పాకల,శివనేనిగూడెం, వెలిమినేడు గ్రామాలలో టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆనాడు పేదవాడి అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీపేదల పక్షాన నిలబడింది. తొమ్మిది నెలల్లో అధికారంలోకి రాగానే భారతదేశంలోని ఎక్కడా లేని విధంగా ఇక్కడ పేదవాడికి రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అలాగే ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త ప్రతి పేదవాడు కోరుకుంటున్నాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు చిన్న సమస్య వచ్చినా మేము ఉన్నాము అంటూ అండగా నిలబడతామని అన్నారు.రాబోయే రోజుల్లో అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన తిరిగి పార్టీని బలోపేతం చేసి వచ్చే ప్రతి స్థానిక ఎన్నికలలో కచ్చితంగా పోటీ చేస్తాం నకిరేకల్ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు కొంపల్లి అశోక్,జినుకల లింగస్వామి, నార్కెట్ పల్లి అధ్యక్షులు బండారపు శివ, పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య, పార్లమెంట్ ఏసి సెల్ నాయకులు చింత లక్ష్మణ్, మాజీ మండల కార్యదర్శి చింత రాజు,అమరోజు ఉపేందర్,మేడి లింగయ్య నూనె అంజయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

### ఎమ్మెల్యే బాలు నాయక్

### సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**దేవరకొండ, మే 2, (ప్రజాదర్బార్):**

దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే అధికారపు క్యాంపు కార్యాలయం నందు దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగు తుందని అన్నారు. అంతక ముందు దేవర కొండ పట్టణ కేంద్రంలోని బచ్ పన్, ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొని, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం చేసి, మెమెంటో అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పది ఫలితాలలో మేటి..

# బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలకు లేదు సాటి

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే 2**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో(2024-25) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి, రంగారెడ్డినగర్ ప్రాంతంలో గల బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో మేటి బ్రైట్ పాఠశాలకు లేదు సాటి.. అని మరోమారు నిరూపించారు. కే.శ్రుతి573/600, ముఫ్టీన్ ,565/600, లక్ష్మీ ప్రసన్న ,564/600,బి,ప్రవీణ్ 563/600, శివం కుమార్ ఝా 561/600,అనురాగ్ యాదవ్ 557/600, రుతుజా బొరోలే 557/600,అంబటి హాసిని 556/600, సి.రుచిత555/600,జోయ తబస్సుమ్ 554/600, తోపాటు 30 మంది విద్యార్థులు 500 పైగా మార్కులతో విజయబావుటా ఎగరవేశారు.97% శాతంతో ఉత్తీర్ణత ఫలితాలు సాధించి ఈ ప్రాంతానికే తలమానికంగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ లయన్ డాక్టర్. వినోద్ జాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల క్యాంపస్ హాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందంతో కలిసి పుష్ప గుచ్ఛాలతో సన్మానిస్తూ అభినందించారు. తల్లి దండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల అకుంఠితదీక్ష తో ఇంతటి గొప్ప ఫలితాలు సాధించగలిగామన్నారు.ఇదే స్ఫూర్తితో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలధి రోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు..పారిశ్రామిక వాడ ప్రాంతం కావడంతో అత్యధికంగా కార్మికులు, కర్షకులు,పేదలు అత్య ధికంగా నివసిసిస్తుంటారని సాధారణమైన ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి సంవత్సరం అసాధారణ ఫలితాలు సాధిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ఆయేషా బేగం, ఉపాధ్యాయులు వికాస్,ప్రభు, నాగార్జున,ముంతాజ్ బేగం, శ్రీదేవి,అంబిక,తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.



# పద్మశాలీ కులస్తుల మన్ననలు పొందాలి

### ఆ పదవికి వన్నె తేవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**శాయంపేట, మే2 ప్రజాదర్బార్ :**

పద్మశాలి కులస్తులకు అందుబాటులో వుంటూ వారి మన్ననలు పొందాలని, ఆ పదవికి వన్నె తేవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఎస్వీకేకే ఫంక్షన్ హాల్లో 'టీఆర్పీఎస్' ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. 'టీఆర్పీఎస్' మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార ఈ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడు మధుసూదన్ , మండల గౌరవ అధ్యక్షుడు కందగట్ల ప్రకాష్, కోశాధికారి రంగు శ్రీధర్, సభ్యులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పద్మశాలి ల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర కుషించడంతోపాటు, తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. నేటి తరానికి ఆదర్శప్రాయుడని అన్నారు. మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, వేజేస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, యూత్ అధ్యక్షులు యాదగిరి, సోషల్ మీడియా కన్వీనర్లు మంత్రి రమేష్, దాసి శ్రావణ్ కుమార్, శాయంపేట మండల పద్మశాలీలు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు

# సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

### కంబాలపల్లి ఆనంద్



**దేవరకొండ(పీఏ పల్లి), మే 2, (ప్రజాదర్బార్):**

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున పీ.ఏ.పల్లి మండల పరిధిలోని బాలాజీ నగర్ తండా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ను గత మూడు సంవత్సరాలుగా నిలిపి వేసిందని, ఎర్రటి ఎండలో ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడుతున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తూ కూలీల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్లో నిధుల కోత విధించడం దారుణమని, గతం కంటే సగానికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు చేయడం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, గత 7, 8 సంవత్సరాల నుండి కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదని, మౌలిక సదుపాయాలు టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మంచినీళ్ల వసతి కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కావలి కృష్ణయ్య, ఆర్.సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ దశరథ్ రెడ్డి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ కోర్టులో

# అఘోరి శ్రీనివాస్‌ను ప్రవేశపెట్టిన పోలీసులు

### రిమాండ్ పొడిగింపు కొరకై న్యాయస్థానం ముందు అఘోరి శ్రీనివాస్



**షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):**

ఒక సంచలన కేసుగా తెలంగాణ రాష్ట్రంలో నమోదయి చిట్ట చివరకు పోలీసుల చేతిలో అరెస్టు అయ్యి జైలుకు తరలింపబడ్డ అఘోరి శ్రీనివాస్ ను రిమాండ్ పొడిగింపు కొరకై షాద్ నగర్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు పోలీసులు ప్రవేశపెట్టారు, వాస్తవానికి అఘోరీ శ్రీనివాస్ ను చేవెళ్ల కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉండగా, చేవెళ్ల కోర్టు ఇన్చార్జిగా షాద్ నగర్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉన్నందువలన షాద్ నగర్ కోర్టులో అఘోరి శ్రీనివాస్ ను ప్రవేశపెట్టారు. అఘోరీ రి శ్రీనివాస్ కస్టడీ కోరుతూ మోకిలా పోలీసులు పిటిషన్ వేసినట్లు సమాచారం.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎంపీ ఈటెల రాజేందర్ , ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్ పెట, మే02 (ప్రజా దర్బార్):**

ధాన్యం కొలుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లు సూచించారు.మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్, కేశవరం,జగంగూడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ప్రారంభించారు. రైతాంగం పండించిన ప్రతి గింజను సొసైటీలోనే అమ్మాలని రైతులకు ఎంపి ఈటల రాజేందర్ సూచించారు. రైతులు దలారులను నమ్మి మోసపోకుండా సొసైటీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి దాన్యాన్ని అమ్మాలన్నారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనసాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి తో కలిసి కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్, డిసిఎంఎస్ వైస్ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జామురవి,శామీర్ పేట సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య యాదవ్,మాజీ ఎంపిటీసీ నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు,నాయకులు రైతులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
SATURDAY, 3 MAY 2025

## రాహుల్ కృషితోనే బీసీలకు రిజర్వేషన్లు

**డి సి సి అధ్యక్షులు శ్రీహరిరావు**

**నిర్మల్,మే1(ప్రజాదర్బార్, ప్రతినిధి)**
భారత్ జోడో పేరిట రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర ఫలితంగానే బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని డీ సి సి అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. ఇందుకు బీసీలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో పేరిట చేసిన యాత్రలో ఎందరో ప్రజలను ఆయన కలుసుకున్నారన్నారు. ఈ యాత్రలో రాహుల్ ను కలిసిన పలువురు బీసీ లకు



రిజర్వేషన్లను కల్పించాలని కోరారన్నారు. ఈ మేరకు రాహుల్ ఇచ్చిన హామీ ఫలితంగానే బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎన్నికలకు ముందు సాక్షాత్తు హెూం మంత్రి అమిత్ షా రిజర్వేషన్లు సాధ్యం కావని ప్రకటించి ఇపుడు ప్రకటించటం ఇందుకు నిదర్శనం అన్నారు. కాగా రాష్ట్రంలో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బి సి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తీర్మానం చేస్తూ ఆమోదం కోసం కేంద్రానికి పంపించిందని అన్నారు.
రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టిన రాష్ట్రాల్లో కూడ బి సి లకు రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం రాహుల్, రేవంత్ రెడ్డిల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, సాద సుదర్శన్, ఎంబడి రాజేశ్వర్, నాందేడపు చిన్ను, గాజుల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ అవార్డుకి ఎంపికైన సింగరేణి కార్మికుడు

**మంచిర్యాల ప్రతినిధి, మే02(ప్రజాదర్బార్)**



శ్రీరాంపూర్ ఆర్కే-7 గనిలో పని చేస్తున్న బుర్కాల విక్రమ్ సామాజిక సేవ రంగంలో చేసిన విశిష్ట కృషికి గాను నంది అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని మాచారం సేవ ఫౌండేషన్, తెలుగు సంస్కృతీ సాహితి సేవ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్నవారికి నంది అవార్డు ప్రధానం చేస్తున్నారు. ఇందులో భాగంగా విక్రమ్‌ను ఈ ఏడాది సామాజిక సేవ విభాగంలో అవార్డు కోసం ఎంపిక చేసినట్టు ట్రస్ట్ చైర్మన్ గౌరీశంకర్ తెలిపారు. ఈ నెల 4న హైదరాబాద్ చికడపల్లిలోని త్యాగరాయ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు, సన్మాన పత్రం అందించనున్నారు.

## విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**విజయ్ దేవరకొండ గిరిజనులను టెర్రరిస్టులతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్ డిమాండ్**

**షాద్ నగర్ 2 మే (ప్రజాదర్బార్):**



ఈ దేశానికి మూలపురుషులు ఆదివాసులు అలాంటి వారి పైన సినిమా హీరో విజయ దేవరకొండ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్‌లో భాగంగా విజయ దేవరకొండ మాట్లాడుతూ పహల్గావ్ (జాము కశ్మీర్)లో టెర్రరిస్టులు కాల్పులు జరపడంపై స్పందించారు అంతవరకు బాగానే ఉన్నది, కానీ 500 సంవత్సరాల క్రితం ఆదివాసులు గిరిజనులు ఈ విధంగానే కొట్టుకునేవారని ఈ విధంగానే దాడులు చేసేవారని వాక్యానించారు వారికి చదువు రాదని చదువు లేదని హీనమైన మాటలతో వారి పైన నిందలు వేశారు వారినీ అవమాన పరిచారు కావున తక్షణమే విజయ్ దేవరకొండ పై సుమోటోగా పోలీసులు కేసు నమోదు చేయాలని, ఎస్సీ ఎస్టీ కమిషన్ కేసు నమోదు చేసి విచారణ జరిపించాలని, వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ఉన్నది.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితా నోటీస్ బోర్డ్ పై ప్రచురణ

**నిజాంసాగర్ (జుక్కల్) మే 2, (ప్రజాదర్బార్):**
నిజాంసాగర్ మండలంలోని వెల్గానూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితా గ్రామ పంచాయతీ సెక్రటరీ గంగాసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డ్ పై ప్రచురించారు. గ్రామంలోని 15 మంది అర్హులైన లబ్దిదారులను ఇండ్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎంపిక చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి, కారోబార్ భీమయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు సంపత్ రెడ్డి, నాయకులు విఠల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ నియంత్రణ చట్టంపై స్పెషల్ డ్రైవ్

**ఆసుపత్రులు స్కానింగ్ సెంటర్లపై హనుమకొండ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు**

**ఆసుపత్రుల రికార్డులను పరిశీలించిన వైద్యాధికారి ఏ అప్పయ్య**



**హనుమకొండ ప్రజాదర్బార్ మే2 :**
లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు వివిధ స్కానింగ్ సెంటర్ లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి ఏ అప్పయ్య వివిధ ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్లను తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా ఆర్ఆర్ హాస్పిటల్ బృందంతో శుక్రవారం గార్డియన్ హాస్పిటల్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ లో రికార్డులు, సర్టిఫికెట్ లు, స్కానింగ్ మెషిన్ లు, ఫామ్ఎఫ్ ఆన్లైన్ , ఆఫ్ లైన్ రికార్డులు చూసారు. పిసి అండ్ పిఎన్డిటి , ఎంటిపీ చట్టం ప్రకారం నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ధరల పట్టిక, గర్భిణీ ల పూర్తి వివరాలు, రిఫర్ చేసిన డాక్టర్ వివరాలు రికార్డ్ లలో నమోదు చేయడం తో పాటు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సందర్శకులకు కనిపించే విధంగా వెయిటింగ్ హాల్ స్కాన్ రూమ్ లో లింగ నిర్ధారణ కు సంబంధించిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. స్కాన్ రిపోర్టులను, స్కాన్ ఇమేజ్ లను 2 స లు భద్రపరచాలన్నారు. ఎంటీపీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిభంధనలకు లోబడి అబార్షన్స్ చేయాలని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎంటీపీ కిట్లు మందుల షాపుల్లో డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని అమ్మిన వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని , కొందరు సొంతంగా ఎంటీపీ కిట్లు కొనుక్కొని వాటిని వినియోగించి తీవ్రమైన సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్నారని అలాంటి వారి వివరాలను కార్యాలయంలో తెలియజేయాలని ఆయన కోరారు. ఈ తనిఖీ లో గమనించిన లోపాలను అనుసరించి ఇప్పటివరకు నాలుగు నోటీస్ లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి సి పి ఎన్ డి టి ఆక్ట్ లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపినారు. పిసిపిఎన్డిటి రిజిస్ట్రేషన్ అయిన సమయంలో ఏ రేడియాలజిస్ట్ కైతే పర్మిషన్ ఇవ్వడం జరిగిందో వారే స్కానింగ్ చేయాలని, ఒకవేళ వారిని మార్చాల్సి వస్తే నెలరోజుల ముందే డిఎంహెచ్ఓ కార్యాలయం నుండి అనుమతి తీసుకోవాలన్నారు.
అలాగే పాత మిషన్ కంపెనీ వారి కమ్మినా,కొత్త మిషన్ కొనాలనుకున్న వాటి విషయాన్ని ముందే తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య, ఎంసిపిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, స్టాటిస్టికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, ఎచ్ యిఒ రాజేశ్వర్ రెడ్డి,సుప్రియ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి


**మంత్రి పొంగులేటి**

**ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 పైలెట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి**

**ఈనెల 4 నిర్వహించనున్న నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి మే 02 (ప్రజా దర్బార్)**
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాబితాలో ఎవరైనా అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్-1, లిస్ట్-2 , లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు. గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు పైలెట్





మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని తెలిపారు. ప్రతి మండలానికి రెండు బృందాలను ఏర్పాటు చేయాలని, స్థానిక తహసిల్దారును ఒక బృందంలో,మరో తహసిల్దారును ఇంకొక బృందంలో ఏర్పాటు చేయాలని,మొత్తం ఒక గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి ముందుగానే గ్రామంలో దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని, గ్రామాలను సందర్శించే సమయంలో సంబంధిత గ్రామ రికార్డులన్నిటిని బృందాలు వెంట తీసుకువెళ్లాలని, అలాగే హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈనెల 4న నిర్వహించనున్న నీట్ పరీక్షకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని,జిల్లా యంత్రాంగం వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని నీట్ పరీక్ష సజావుగా నిర్వహించాలని నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, సి.సి.ఎల్.ఎ డైరెక్టర్ మకరంద్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి.వి.పి. గౌతమ్,లా అండ్ ఆర్డర్ డిఐజి మహేష్ భగవత్ తదితరులు పాల్గొనగా జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఎఎస్,ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అదనపు ఎస్పీ రమేష్,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి,నీట్ నోడల్ అధికారి శ్రీనివాసులు,తదితరులు హాజరయ్యారు.

## తోటి ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్

**వివరాలు వెల్లడించిన రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే 2(ప్రజాదర్బార్)**
తోటి ఉద్యోగి వద్ద లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు సీనియర్ అసిస్టెంట్ శుక్రవారం పట్టుబడ్డాడు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే శ్రీధర్ ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం సంబంధిత అధికారి నుండి రూ. 8వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ...ఓ అధికారికి సంబంధించిన టీఏ బిల్లు పాస్ చేయడం కోసం రూ. 8వేలను శ్రీధర్ డిమాండ్ చేయగా, సంబంధిత వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో శుక్రవారం సాయంత్రం 4:00 ప్రాంతం లో ఏసీబీ అధికారులు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో శ్రీధర్ ను నగదుతో పాటు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. శ్రీధర్ పై కేసు నమోదు చేసి ఏసీబీ అధికారులు వెంటనే నాంపల్లి న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు. ఎవ్వరైనా అధికారులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేయాలని తెలిపారు.



## పహల్గామా ఉగ్రదాడి బాధాకరం

**మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**కోదాడ,మే 2(ప్రజాదర్బార్):**



జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో ఇటీవల టూరిస్టులపై ఉగ్ర వాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ సాధారణ 3వ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పహల్గామ ఉగ్ర దాడిలో 28 మంది భారతీయ పౌరులు మరణించిన వారికి కోదాడ వ్యవసాయ మార్కెట్ తరపున నివాళులర్పించి మౌనం పాటించారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత 11 సంవత్సరాల నుంచి దేశంలో బీజేపీ హయాంలో కుల, మత ఘర్షణలు పెరిగిపోయాయని,ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్రంలో బిజెపి ప్రధాని మోదీ హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలో జరుగుతున్న దాడులను అరికట్టడంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. హోమ్ మంత్రి పదవికి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన వారికి భారీగా ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో మార్కెట్ లో ఉన్న సమస్యలను వాళ్ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చైర్పర్సన్ విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తోనే నియోజకవర్గంలు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ బషీర్, గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్, డైరెక్టర్లు, అకౌంటెంట్ శ్రీను, సూపర్వైజర్ రంజిత్ సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు



ప్రతి నియోజకవర్గంలోని
పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
ఈ నెల ఐదు నుంచి 20వ తేదీ వరకు
28 మండలాలలో భూభారతి సదస్సులు
నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(ప్రజాదర్బార్/ మహబూబునగర్)

ఇందిర మైండ్లు 600 చదరపు అడుగులకు మించ వద్దని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలోని తమ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో మాట్లాడారు. ఈనెల ఐదు నుంచి 20వ తేదీ వరకు మండలాలలో భూభారతి సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను మంత్రి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏ రోజుకు ఆరోజు ఇన్చార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని, అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్ల ను కేటాయించి లబ్దిదారులని ఎంపిక చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె రామకృష్ణారావుతో కలిసి భూ భారతి, ఇందిర మైండ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్ పి లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనర్హులు అని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్న కూడా రద్దు చేస్తామని మంత్రి తెలిపారు. జాబితా 1, జాబితా 2, జాబితా 3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను మాత్రం ఎంపిక చేయాలన్నారు.

**మే 5 నుంచి 20వ తేదీ వరకు:**

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాలలో నిర్వహించిన మాదిరిగానే మే 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాకు ఒక మండలం చొప్పున 28 జిల్లాలలోని 28 మండలాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. పైలెట్ మండలాలలో వచ్చిన దరఖాస్తులను ఈ నెల 31వ తేదీ వరకు పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటివరకు 590 మండలాలలో అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, 85,527 మంది పౌరులు, లక్ష 62 వేల 577 మంది రైతులు పాల్గొన్నారు అని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ భూములకు సంబంధించిన పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టా ఉండి పొజిషన్ మీద లేని వారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు:**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నెల నాలుగవ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకోసం 24 జిల్లాలలో 190 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచినీరు తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, సీసీఎల్ఏ డైరెక్టర్ మకరంద, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్, లా అండ్ ఆర్డర్ డి ఐ జి మహేష్ భగవత్ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహం వివాదస్పదం
# కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం



**అల్వాల్, మే 2 (ప్రజాదర్బార్):**

అల్వాల్‌లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ తీరును అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద డిసి శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక పార్టీ, ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, దేశానికి ఆదర్శమని అన్నారు, బిఆర్ఎస్ నాయకుల తైలి హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సమాజంలో వ్యక్తిగత దౌర్జన్యానికి పాల్పడి, కులం పేరుతో దూషిస్తున్నారని, ప్రభుత్వ అధికారులను బెదిరించడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ అభిమానులు మండిపడ్డారు. బిఆర్ఎస్ కార్పొరేటర్ సబిత భర్త అనిల్ కిషోర్ పై అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ లకు ఫిర్యాదు చేసి, క్రిమినల్ కేసులు పెట్టగా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్వాల్ డీసిని వ్యక్తి గత దూషణలకు పాల్పడడం, సరికాదని ఆయనకు మద్దతు తెలపడదానికి మున్సిపల్ కార్యాలయానికి తాము రావడం జరిగింది అని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యకిరణ్, సర్కిల్ డివిజన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాయకులు లక్ష్మి కాంత్ రెడ్డి, సీఎల్ యాదగిరి, కృష్ణ గౌడ్, ఉదయ్ కుమార్, టీఎస్ సంజీవ్ కుమార్, రఘు, మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానకొండూరులో
# మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ సంబరాలు

**అల్వాల్, మానకొండూరు, (ప్రజాదర్బార్):**

కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన కూడా చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ, మానకొండూరు మండల కేంద్రంలో భారతీయ



జనతా పార్టీ (బీజేపీ) శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు కండి రాజిరెడ్డి మాట్లాడుతూ, "ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) ఎంతో మేలు చేస్తుంది. కులగణన ద్వారా బీసీలకు సరైన న్యాయం జరుగుతుంది. అంతేకాకుండా, దేశంలో అక్రమంగా చొరబడిన వారి వివరాలు కూడా ఈ గణన ద్వారా తెలుసుకోవచ్చు" అని అన్నారు. ఈ వేడుకలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణ్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, నాయకులు సొన్నాకుల శ్రీనివాస్, మావర్ల కోటేశ్వర్, అడప రవి, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మీస రమణయ్య, మచ్చ రవీందర్, నందగిరి బలరాం, మియాపురం పనింద్ర చారి పాల్గొన్నారు.

## 24గంటలలో మర్డర్ కేసును
# ఛేధించిన దేవునిపల్లి పోలీసులు

ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులకు, ఎస్పికి అభినందనలు

కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి మే 02

తేది 30.04.2025 నాడు రాత్రి సమయములో దేవుని పల్లి పీఎస్ పరిధిలోని నర్సన్నపల్లి గ్రామంలో ఒక వివాహిత ఆమె వ్యవసాయభూమిలో అనుమానాస్పద స్థితిలో చనిపోయినది ఉన్నది అని తేది: 01.05.2025 నాడు ఉదయం 0600 గంటలకు సమాచారం రాగా అట్టి విషయమై దేవునిపల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది. మృతురాలు చిదుర కవిత %జె/శ్రీ% గంగారెడ్డి వయసు 44 సంవత్సరాలని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చంపినారు అని ఇట్టి కేసులో జిల్లా %శ్రీ% గారి ఆదేశానుసారం, %శ్రీ% కామారెడ్డి గారి పర్యవేక్షణలో ఒక బృందం ఏర్పాటు చేసుకొని కెమెరాల ద్వారా మరియు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మరియు పాత నేరస్తుడు అయిన మహేష్ పైన అనుమానం కలిగి పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుంది.

**కేసు వివరాలు**

నిందితుడైన మహేష్ ఇదివరకే భిక్కనూర్ %శ్రీ% మర్డర్ కేసు లో కేసు నమోదు కాగా అట్టి కేసు విషయములో బెయిలు కొరకై మృతురాలు చిదుర కవిత వద్ద 1,00,000/- రూపాయలు అప్పు తీసుకోగా అట్టి డబ్బులు చెల్లించమని మృతురాలు కవిత అడుగుతుండగా మృతురాలిని చంపిస్తే అట్టి డబ్బులు కట్టవలసిన అవసరం ఉండదని ఆమె హత్యకు పథకం వేసుకున్నాడు. తేదీ 30.4.2025 నాడు మృతురాలికి అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లిస్తానని చెప్పి ఆమె వ్యవసాయ భూమి వద్దకు రావాలని నమ్మించగా మృతురాలు కవిత వ్యవసాయ భూమి వద్దకు రాగానే అతని పథకం ప్రకారం మృతురాలి ముక్కుపై బలంగా గుద్దగ క్రింద పడిపోగానే ఆమె చీర కొంగుతో ఉరి పెట్టి ఊపిరి ఆడకుండా చేసి ఆమెని చంపి ఆమె పై ఉన్న బంగారు కమ్మలు, మాటీలు, వంక ఉంగరం మరియు ఆమె మొబైల్ ఫోన్ దొంగిలించి ఎవరికి అనుమానం రాకుండా అక్కడి నుండి పారిపోయినాడు.

**నిందితుడి వివరములు:**

జంగంపల్లి మహేష్ S/o నర్సింలు, వయస్సు: 27 సం.రాలు., కులం:ముదిరాజ్, వృత్తి: డ్రైవర్, R/o చింతమాన్ పల్లి గ్రామం, దోమకొండ మండలం, కామారెడ్డి జిల్లా,

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు
ఒక జత బంగారు కమ్మలు
ఒక జత బంగారు మాటీలు, ఒక బంగారు వంకు ఉంగరం
ఒక మొబైల్ ఫోన్

ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని మర్డర్ కేసుని 48 గంటలలోపు ఛేధించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. యస్.రామన్, దేవునిపల్లి ఎస్సై జి. రాజు, క్రైమ్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.




# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మే 02:**

బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కుల గణన పై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ నందివనపర్తి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నందివనపర్తి గ్రామ మాజీ సర్పంచ్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రాయకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ 2010 లోనే బిజెపి తన వైఖరిని నాడు లోక్సభలో ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ అను కూలంగా ఉన్నామని అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ కి లేఖ రాయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కులగణను పక్కనపెట్టి 2011లో కేవలం జన గణన మాత్రమే చేయ డం జరిగింది. స్వాతంత్రం అనంతరం అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 2014 వరకు కులగణన ఎందుకు చేయలేక

**కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం హర్షించదగ్గ విషయం**

పోయింది అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్ల రాజకీయం మరియు అధికారం తప్ప దేశం మీద తరతరాలు ఎలాంటి ప్రేమ ఉండదని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీలకు అనుకూలంగా తీసుకున్న కులగన నిర్ణయాన్ని బీసీ కులాలు, బీసీ సంఘాలు హర్షిస్తున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోగికార్ రమేష్, సామ సంతు, వంగూరు సాయి, బూత్ అధ్యక్షులు పంబాల శివాజీ, పంతం మధుకర్ యాదవ్, శివ యాదవ్, కొండాపురం రాజ్ కుమార్, కొండాపురం శ్రీనివాస్, మూలి వెంకటయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు



**మోమిన్ పేట మే 1 ప్రజా దర్బార్.**

మేడే వేడుకలను మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోమిన్ పేట మండల పరిధిలోని రంగపల్లి సిపిఐ ఎం ఆధ్వర్యంలో పార్టీ జెండాను చగాని అంజనేయులు ఆధ్వర్యంలో నన్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే ఒకటి బై 1886 చికాగోలో ఇచ్చింది అన్నారు. సుమారు నాలుగు లక్షల మంది కార్మికులు ఎనిమిది గంటల పని దినం కోసం సమ్మె నిర్వహించారన్నారు. చికాగోలో శాంతియుత ర్యాలీలు పోలీస్ అధికారులపై బాంబు విసిరినప్పుడు అది హింసగా మారింది దీనికి ఫలితంగా అధికారులు పోరులు మరణించారని తెలిపారు. ఈ విషాద సంఘటన కార్మికుల హక్కులకు అంతమైన శక్తివంతమైన సంఘీభావాన్ని రేకె ఇచ్చింది అన్నారు. ప్రపంచ సమైక్య కార్మికులను గౌరవించడానికి ఒకరోజు మేడే వేడుకను ప్రకటించింది ఇప్పటినుంచి మేడేను ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింగిడ్ల రాములు ఏమి, గొల్ల వెంకటయ్య, బక్క రెడ్డి, పులి గారి పెంట, మాజికుని రామచంద్ర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ధన్ పాల్ లక్ష్మీబాయి & విట్టల్ గుప్తా
# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి

**నిజామాబాద్ మే 02 : ప్రజా దర్బార్ ప్రతినిధి:**

ధన్ పాల్ లక్ష్మి బాయి & విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి కేంద్రం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సందర్భంగా ధన్ పాల్ లక్ష్మి బాయి %ఓ% విట్టల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత అంబలి పంపిణి కార్యక్రమం గత పది సంవత్సరాల నుండి చేపట్టడం జరుగుతుంది. 11 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న ఈ అంబలి పంపిణీ కార్యక్రమాన్ని గత మూడు సంవత్సరాల నుండి మా ట్రస్ట్ ద్వారా నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్ది రమేష్ (లలిత రైస్ హౌస్) వారి ప్రాంగణంలో నిర్వహిస్తున్నందుకు గాను వారికి నా యొక్క ప్రత్యేక అభినందనలు. ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ వారికి తోచిన విధంగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ అధినేత దిగంబర్ పవర్, తాజా మాజీ కార్పొరేటర్ బైకన్ సుధా మధు , నగర ప్రముఖులు పున్నయ్య , సదాశివ ,రామ స్వామి , బీజేపీ మండల అధ్యక్షులు తారక్ వేణు, శిలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో ఉపాధి హామీ
# కూలీలకు ఊరట

**రోజుకు గరిష్టంగా 307. రూపాయలు అందేలా పనులు**

మర్పల్లి మే. 2. ప్రజా దర్బార్.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వేసవిలో ఉపాధి పనులు చేసే కూలీలకు ఊరట లభించనుంది. కొలతల ప్రకారం పనిచేసిన కూలీలకు రోజుకు గరిష్టంగా 307. రూపాయలు చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. గ్రామీణులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా తమ



తమ సొంత గ్రామాలలోనే పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2005. వ. సంవత్సరంలో ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది. అప్పట్లో ఉపాధి కూలీలకు రోజువారి కూలీ కింద 87 రూపాయల 50 పైసలు చెల్లించబడేది. ఆ తరువాత 2020 - 21వ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలకు కనీస వేతనం కింద రోజుకు 230 రూపాయలు చెల్లించారు. 2021- 22 వ. ఆర్థిక సంవత్సరంలో 243 రూపాయలు, 2022 - 23వ. ఆర్థిక సంవత్సరంలో 272 రూపాయల చొప్పున చెల్లించారు అదేవిధంగా 2023 - 24వ ఆర్థిక సంవత్సరంలో 287 రూపాయలు, 2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలకు రోజువారి కూలి కింద 300 రూపాయలు చెల్లించగా 2024- 26వ. ఆర్థిక సంవత్సరంలో 307. రూపాయలు చెల్లించబడుతుందని ఉపాధి హామీ అధికారులు తెలిపారు. మర్పల్లి మండలంలోని 27 గ్రామపంచాయతీలలో సుమారు 7850 మంది కూలీలు పనిచేస్తున్నట్లు మర్పల్లి ఉపాధి హామీ ఎపిఓ. అంజిరెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు ఫిబ్రవరి నెల నుండి, జూన్ నెల వరకు 15% నుండి, 30% వరకు గతంలో వేసవి బత్యం కింద అదనంగా డబ్బులు అందించేవారు. వీటితోపాటు పార, గడ్డపార, తాగునీటికి సంబంధించి అదనపు పత్యం కూడా అందించే వారని ఉపాధి కూలీలు తెలిపారు. గతంలో మాదిరిగా వేసవికాలంలో ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాలలో నీడ కోసం షామియానాలు, కూలీలు పనిచేస్తూ గాయాలకు గురైతే ప్రథమ చికిత్స బాక్సులు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని మర్పల్లి మండలంలోని ఆయా గ్రామాల ఉపాధి కూలీలు కోరుతున్నారు. అలాగే తమకు రోజువారి వేతనంతో పాటు వేసవి భత్యం డబ్బులు కూడా సకాలంలో తమ బ్యాంకు ఖాతాలలో జమ చేయాలని ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్మికులకు శ్రమకు తగిన గుర్తింపు
## ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం

**తెలంగాణ సర్పంచ్ల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొనింటి సురేష్**

**మోమిన్ పేట మే ఒకటి ప్రజా దర్బార్.**



కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొనింటి సురేశ్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని, అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపు కునేందుకు సంఘటిత, అసంఘటిత కార్మికులు సన్నద్ధం అవుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదని వాపోయారు. ప్రైవేటీకరణ పెరిగి న కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోందని, ఫలి తంగా శ్రమదోపిడీ పెరుగుతోందనీ ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల దృష్ట్యా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న వారికి కనీస వేతనం 30 వేలు చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మే 2 (ప్రజా దర్బార్):**

ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ జనాభా లెక్కలతో పాటుకుల గణన చేపట్టాలని మోడీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నందుకు పాలాభిషేకం చేశామన్నారు కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదని మోడీ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రతి కులస్తులు స్వాగతిస్తున్నారని కుల గణన సమ్మిళిత వృద్ధి వేగం గా పుంజుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుత్తికొండ రాంబాబు. కొత్త శ్రీనివాస్. శీలం శ్రీనివాస్. గురుకుంట్ల సాంబయ్య. ఆరెల్లి శ్రీనివాస్. ఎండి షఫీ. కంకణాల సురేందర్ రెడ్డి. నల్ల లింగారెడ్డి. తాళ్ల లావణ్య. మురాహరి గోపాల్. తడిగొప్పుల రమేష్. వలసాని సునీల్. ఇంగిలే రమేష్. పుట్ట శ్రీధర్. స్వామి దాస్. పల్లబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫైర్ అనుమతులు పాటించని షాపింగ్ మాల్స్

**ఆధాయం మీద ఉన్న శ్రద్ధ.. భద్రతల మీద లేదు**

**ఎన్వోసీ తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న షాపింగ్ మాల్స్ యజమాన్యాలు**

**వికారాబాద్ జిల్లాప్రతినిధి, మే02(ప్రజాదర్బార్)**

ప్రజల సౌకర్యార్థంగా షాపింగ్ మాల్స్, ప్రైవేటు దవాఖానాలు, సినిమాధియేటర్లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక వాహనం తిరిగేందుకు 8 ఫీట్ల అనువైన స్థలాలు వదలాల్సి వస్తుంది. లేకపోతే అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలను కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బందికి కష్టతరం అవుతుంది. దీంతో ప్రజల ప్రాణాలు పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ జేఎల్ఎం, కాసమ్, చంద్రన బ్రదర్స్, ట్రెండ్స్ తదితర షాపింగ్ మాల్స్ కు ఎక్కువగా ప్రజలు వస్తుంటారు. ఈ మాల్స్ కు అగ్నిమాప అనుమతులు ఎన్వోసీ తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. సంవత్సరం, 5 సంవత్సరాలకు ఒక సారి రెన్యూవల్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. వాటిని సైతం చేసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అదే విధంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో గాయత్రీ, మిషన్ దవాఖాన తదితర దవాఖానలకు అగ్నిమాపక శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. జన సంచారం ఎక్కువగా ఉన్న ధియేటర్లకు సినిమ్యాక్స్, శైలజా ధియేటర్లకు అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. అగ్నిమాపక వాహనం చుట్టు తిరిగేందుకు అనువైన స్థలం దాదాపు 8 ఫీట్ల వరకు వదలాల్సి ఉంటుంది. షాట్ సర్క్యూట్, ఇతర అగ్ని ప్రమాదలు జరిగినప్పుడు ప్రజలకు పెద్ద ఎత్తున ప్రాణ హాని కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికైన షాపింగ్ మాల్స్, దవాఖానాలు, థియేటర్ యజమాన్యాలు స్పందించి ప్రమాదాలు జరుగక ముందే అనుమతులు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.




**- అనుమతులు తప్పనిసరి : దాసాంజనేయస్వామి, అగ్నిమాపక స్టేషన్ హౌస్ ఆఫీసర్, వికారాబాద్**

షాపింగ్ మాల్స్, దవాఖానాలు, సినిమా థియేటర్లు, హెూటళ్లు నిర్మాణం చేసే ముందే అగ్నిమాపక శాఖ నుంచి తగిన అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వికారాబాద్ జిల్లా కేంద్రంలో చాల వరకు పెద్ద హెూటళ్లు, బట్టల దుకాణాలు అనుమతులు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు జరిగిన ప్రదేశం చుట్టు అగ్ని మాపక వాహనం తిరిగేలా అనువైన స్థలం ఉంచాలి. షాపింగ్ మాల్ కు సెట్ బ్యాగ్ ఉంచే విధంగా చూసుకోవాలి. చిన్న పాటి నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ప్రాణాపాయం జరిగే అవకాశాలు ఉంటాయి.

జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.

# సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్ మే 2 (ప్రజాదర్బార్):**

నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా అని మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి ఫార్చ్యూన్ ఎవెన్యు లో ఉన్నతాధికారులు, కాలనీవాసులతో కలిసి ఆయన పర్యటించారు. కాలనీలో డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యను తీవ్రంగా ఉందని కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు వివిధ రైస్ బిల్డింగ్ల శివ ట్రీట్మెంట్ ప్లాంట్ల ద్వారా వదిలిన మురుగునీరు అంతా తమ కాలనీలో రోడ్లపై చేరడంతో ఫార్చున్ ఎవెన్యు కాలని వారికి దారి లేకుండా మురుగునీరు అంతా రోడ్లపై నిలిచిపోయి, చెరువును తలపిస్తుందని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నపిల్లల స్కూలుకు వెళ్లాలన్న గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ వెళ్లాలన్న సీనియర్ సిటిజన్స్ పనులపై బయటకు వెళ్లాలని చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు కాలనీవాసులు ఎమ్మెల్యే సమక్షంలో అధికారులకు తెలిపారు. సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఉన్నత అధికారులకు సూచించారు. అధికారులు అవుట్ లెట్ సమస్యను పరిశీలించి, తర్వాత పైప్ లైన్, బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ప్రతిపాదనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ చిన్నారెడ్డి, ఈఈ శ్రీకాంతి, డి ఈ రఘు, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, డిజిఎమ్ రాజు, మేనేజర్ మల్లికార్జున్, ఏఎంహెచ్ఓ రజిని, ఎలక్ట్రికల్ ఏఈ లక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, సందీప్ రెడ్డి, సతీష్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, శ్రీనివాస్, స్థానిక కాలనీవాసులు గౌతమ్ రాయ్, సీతరాజు, భుజంగరావు, సోమోజీ, వినోద్, ఖాదర్, హుస్సేన్, సత్య, మన్మధ నాయక్, రవికాంత్, సంతోష్, ఫాతిమా, చిత్ర రఘురాం, వాసవి, రాజు ప్రియ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



# వంటకం రెస్టారెంట్ ప్రారంభం



**కరీంనగర్ క్రైమ్, మే 02(ప్రజాదర్బార్):**

కరీంనగర్ పట్టణంలోని మంకమ్మ తోటలో నూతనంగా ఏర్పాటు చేసిన వంటకం రెస్టారెంట్ ను నేడు మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, బిగ్ బాస్ విన్నర్ నిఖిల్ తో కలిసి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చని అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం అతిథులు రెస్టారెంట్ ను ప్రారంభించి అక్కడే భోజనం చేశారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ విన్నర్ నిఖిల్ మాట్లాడుతూ..మా స్నేహితులు ఏర్పాటుచేసిన ఈ వంటకం రెస్టారెంట్ లో అన్నిరకాల వెరైటీ ఫుడ్ ఇక్కడ లభించనున్నదని ఈ రెస్టారెంట్ ను కరీంనగర్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ..ముఖ్యంగా బేజా ఫ్రై,మటన్ బిర్యానీ, చికెన్ పలావ్, లతోపాటు, అనేక రకాలైన ఫుడ్ ఇక్కడ దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తోపాటు బిగ్ బాస్ విన్నర్ నిఖిల్, నగర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, రాష్ట్ర ఒలంపిక్స్ సంఘం ఉపాధ్యక్షులు నందెల్లి మహిపాల్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్రావు, దిండిగాల మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు నందెల్లి రమ, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, మిడిదొడ్డి నవీన్, రెస్టారెంట్ నిర్వాహకులు..నందెల్లి అవినాష్ వారి బృందం పాల్గొన్నారు.



# వైభవంగా కామరాతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**శేరిగూడ భద్రాయపల్లి బీరప్ప ఉత్సవాల్లో మొదటి ఘట్టం పూర్తి.**

**ధ్వజస్తంభం, ఆలయ శిఖరాల ఏర్పాటు.**

**యజ్ఞ యాగాదుల్లో పాల్గొన్న జడ్పీటిసి మాజీ సభ్యులు ఎమ్మె శ్రీలత సత్యనారాయణ దంపతులు, కురుమ జంటలు**

**బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు**

**కొత్తూరు, మే 2 (ప్రజా దర్బార్):**

శేరిగూడ భద్రాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కామరాతి దేవి సమేత శ్రీ బీరప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మొదటి ఘట్టం పూర్తయింది. జలధివాసం అనంతరం బీరప్ప కామరాతీదేవి విగ్రహాలతో పాటు ఉప ఆలయాలకు చెందిన మహంకాళి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఏకశిల ధ్వజస్తంభం, గర్భాలయ గోపురాలపై శిఖర కళాశాలను ఏర్పాటు చేశారు.

అనంతరం కురుమ కులస్తులు ప్రత్యేక యజ్ఞ క్రతువులో పాల్గొన్నారు. తీర్థప్రసాద వితరణ అనంతరం యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఉపవాస దీక్షలు విరమించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ వేడుకలో జడ్పీటిసి మాజీ సభ్యురాలు శ్రీలత, కడల శ్రీశైలం, ఎమ్మె వెంకటయ్య, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె బాలరాజ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com